వాయిస్ ఆఫ్ ప్రజలు

# వాయిస్ టుడే

VOICE OF PRAJALU

TGTEL/25/A2649

తెలుగు దినపత్రిక

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 10

గురువారం, మార్చి 5, 2026

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD


## అమెరికాతో ఒప్పందం ఎఫెక్ట్.. 48 గంటల్లో 15 లక్షల మంది యూజర్లను కోల్పోయిన ఓపెన్ఏఐ

సామ్ ఆల్ట్ మన్ నేతృత్వంలోని ఓపెన్ఏఐ తన ఏఐ మోడళ్లను ఉపయోగించుకోవడానికి అమెరికా డిపార్ట్‌మెంట్ ఆఫ్ డిఫెన్స్‌కు అనుమతించడంతో ఆ సంస్థకు ఎదురుదెబ్బ తగిలింది. అమెరికా రక్షణ శాఖలో తమ ఏఐ మోడల్స్ వినియోగానికి ఓపెన్ఏఐ పెంటగాన్‌తో ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఒప్పందం కుదిరిన 48 గంటల్లో ఆ సంస్థకు చెందిన ఏఐ చాట్‌బాట్ చాట్‌జీపీజీ నుంచి 15 లక్షల మంది వినియోగదారులు వైదొలిగారు. అయితే ఇందుకు సంబంధించి సంస్థ నుంచి అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. మిలటరీ ఆపరేషన్‌లలో ఏఐ వినియోగానికి మద్దతు ఇవ్వడం పట్ల యూజర్లు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఓపెన్ఏఐని వీడటంతో పాటు కొంతమంది సబ్‌స్క్రిప్షన్ రద్దు చేసుకుంటున్నారు.

## ఇరాన్‌పై

# ఆగని దాడులు

- ఇరాన్‌పై ఐదో రోజూ భారీ దాడులు కొనసాగించిన ఇజ్రాయెల్, అమెరికా
- టెహ్రాన్ సమీప అణు కేంద్రం ధ్వంసమైందని ప్రకటన
- గల్ఫ్ దేశాలు, ఇజ్రాయెల్‌పై క్షిపణుల వర్షం కురిపించిన ఇరాన్
- దుబాయ్‌లో అమెరికా రాయబార కార్యాలయం లక్ష్యం
- సైనిక, ఆర్థిక వ్యవస్థల్ని ఛేదిస్తామని విప్లవ గార్డు హెచ్చరిక



దుబాయ్: పశ్చిమాసియా ప్రాంతంలో ఉద్రిక్తతలు మరింత తీవ్రమయ్యాయి. ఇరాన్‌ను లక్ష్యంగా చేసుకుని ఇజ్రాయెల్, అమెరికా బలగాలు ఐదో రోజుకూ ఎడతెరిపిలేని దాడులు కొనసాగించాయి. ఇరాన్‌తో పాటు లెబనాన్‌పైనా దాడుల పరిధిని విస్తరించాయి. టెహ్రాన్, కోమ్, ఉరుమియా, కెర్మన్‌షా వంటి ప్రధాన నగరాలపై పలు విడతలుగా బాంబులు, క్షిపణులు ప్రయోగించాయి. ఇస్ఫహాన్‌లోని క్షిపణి నిల్వ కేంద్రం తీవ్రంగా దెబ్బతిన్నట్లు సమాచారం. టెహ్రాన్ సమీపంలో నిర్మాణంలో ఉన్న నూతన అణు ప్రాజెక్టు కేంద్రాన్ని పూర్తిగా ధ్వంసం చేసినట్లు ఇజ్రాయెల్ ప్రకటించింది. ఇరాన్‌కు చెందిన వైఏకే130 యుద్ధవిమానాన్ని కూల్చివేసినట్లు తెలిపింది. ఇప్పటివరకు ఇరాన్‌కు చెందిన పదిహేడు యుద్ధ నౌకలను సముద్రంలోనే పేల్చివేసినట్లు అమెరికా వెల్లడించింది. అమెరికా సైనిక వర్గాల ప్రకారం, ఇరాన్‌లో రెండు వేలకుపైగా లక్ష్యాలను ఛేదించారు. వందలాది బాలిస్టిక్ క్షిపణులు,

(మిగతా 2వ పేజీలో)





# రాజ్యసభకు వేం నరేందర్‌రెడ్డి

- ఇప్పటికే ఖరారైన అభిషేక్ మను సింఘ్వీ అభ్యర్థిత్వం
- జూమ్ సమావేశంలో తుది నిర్ణయం
- సీఎం పట్టుదలకే అధిష్ఠానం గౌరవం
- గురువారం నామినేషన్లు దాఖలు చేసే అభ్యర్థులు

న్యూఢిల్లీ: తెలంగాణ నుంచి రాజ్యసభకు పోటీ చేసే అభ్యర్థుల ఎంపికపై కాంగ్రెస్‌లో నెలకొన్న ఉత్కంఠకు తెరపడింది. సుదీర్ఘ చర్చల అనంతరం పార్టీ అధిష్టానం ఇద్దరు అభ్యర్థులను ఖరారు చేసింది. జాతీయ స్థాయి నేత, సీనియర్ న్యాయవాది చాఎప్త్రఅంప్త్రవని మీఖఅబ రాఅఅస్త్రప్త్రజఅ అభ్యర్థిత్వం ఇప్పటికే నిర్ణయించగా, రాష్ట్రానికి చెందిన సీనియర్ నేత వేం నరేందర్‌రెడ్డికి కూడా అవకాశం కల్పించింది. అభ్యర్థుల ఎంపికకు ముందు ఢిల్లీలో ఆసక్తికర పరిణామాలు చోటుచేసుకున్నాయి. ముఖ్యమంత్రి స్వయంగా ఢిల్లీకి చేరుకుని

(మిగతా 2వ పేజీలో)



## యంగ్ ఇండియా స్కూల్స్
## టెండర్లలో అవినీతి

- త్వరలోనే వివరాలు బయటపెడతాం
- జర్నలిస్టుల హెల్త్ స్కీమ్‌ను పక్కన పెట్టారు
- మాజీమంత్రి హరీశ్ రావు విమర్శలు



## ఇరాన్‌పై యుద్ధం నిలిపివేయాలన్న రష్యా, చైనా

వారి మాటలు పట్టించుకోవాల్సిన అవసరంలేదన్న అమెరికా

# ఐపీఎస్‌ల సంఖ్య పెంచండి

- ప్రస్తుత 83 స్థానాలను 105కు పెంచాలని వినతి
- కేంద్ర హోంమంత్రి అమిత్‌షాతో సీఎం రేవంత్‌రెడ్డి భేటీ
- సైబర్ నేరాలు, నగర విస్తరణతో పెరిగిన అవసరాలు
- మావోయిస్టుల లొంగుబాట్లు, పునరావాసంపై ప్రత్యేక చర్చ

న్యూఢిల్లీ: తెలంగాణ రాష్ట్ర అవసరాలకు అనుగుణంగా ఐపీఎస్ అధికారుల సంఖ్యను పెంచాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కేంద్ర హోంమంత్రి అమిత్‌షాను కోరారు. రాష్ట్ర విభజన తర్వాత 2016లో మొదటి క్యాడర్ సమీక్ష జరిగిందని, 2021లో జరగాల్సిన రెండో సమీక్ష ఆలస్యంగా 2025లో నిర్వహించారని తెలిపారు. ఆ సమీక్షలో కేవలం ఏడుగురు అధికారులను మాత్రమే రాష్ట్రానికి కేటాయించారని వివరించారు. బుధవారం రాత్రి ఢిల్లీలో అమిత్‌షాతో జరిగిన సమావేశంలో ఈ అంశాన్ని ప్రస్తావించారు. రాష్ట్రం ప్రస్తుతం అనేక ఆధునిక సవాళ్లను ఎదుర్కొంటోందని ముఖ్యమంత్రి వివరించారు. సైబర్ నేరాలు, మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, ఆర్థిక మోసాలు, ఇతర శ్వేతకాలర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో అనుభవజ్ఞులైన అధికారుల అవసరం మరింతగా ఉందని చెప్పారు. హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి కమిషనరేట్ల పునర్వ్యవస్థీకరణతో పాటు ప్రతిపాదిత ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ ఏర్పాటుకు కూడా అదనపు ఐపీఎస్ అధికారులు అవసరమని వివరించారు. ప్రస్తుతం రాష్ట్రంలో 83 మంది ఐపీఎస్ అధికారులు మాత్రమే ఉన్నారని, ఈ సంఖ్యను కనీసం 105కు పెంచాలని విజ్ఞప్తి చేశారు. మూడో క్యాడర్ సమీక్షను నిర్దేశిత 2026 సంవత్సరంలోనే నిర్వహించాలని కోరారు. నగర విస్తరణ, జనాభా పెరుగుదల, శాంతిభద్రతల పరిరక్షణ దృష్ట్యా తగిన బలగాలు అవసరమని స్పష్టం చేశారు. ఇటీవలి కాలంలో మావోయిస్టుల లొంగుబాట్ల అంశం కూడా సమావేశంలో చర్చకు వచ్చింది. గత



రెండేళ్లలో రాష్ట్ర పోలీసింగ్‌లో గణనీయమైన మార్పులు తీసుకువచ్చామని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ కాలంలో 591 మంది మావోయిస్టులు ఆయుధాలను విడిచి సాధారణ జీవనంలోకి వచ్చారని అమిత్‌షాకు వివరించారు. అగ్రనేతల లొంగుబాటు,

(మిగతా 2వ పేజీలో)



## త్వరలోనే సింగూర్ డ్యామ్‌ను సందర్శిస్తా

- ప్రాజెక్టుల భూసేకరణకు 5000 కోట్లు
- జూన్ 2 నాటికి భూసేకరణ పూర్తి
- పాలెం వాగు ప్రాజెక్ట్ గేట్లు, రెగ్యులేటర్ సమస్యలను పరిష్కరిస్తా
- ప్రాజెక్ట్ పరిస్థితిని క్షేత్రస్థాయిలో వెళ్లి సమీక్షించండి
- అధికారులకు మంత్రి ఉత్తమ్ ఆదేశాలు

హైదరాబాద్ :సింగూర్ డ్యామ్ భద్రత ప్రభుత్వానికి అత్యున్నత ప్రాధాన్యమని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి

(మిగతా 2వ పేజీలో)



## జైలు నుంచి విడుదలయిన బాల్క సుమన్

క్యాతన్‌పల్లిలో మంత్రి వివేక్ గూండాగిరీ: బాల్క సుమన్ ఫైర్

## రాజ్యసభకు నితీశ్ కుమార్?

బీహార్ రాజకీయాల్లోకి తనయుడి రాక



వాయిస్ టుడే
జనగాత్రం - మనసేత్రం
గురువారం, మార్చి 5, 2026

# ఇరాన్‌పై యుద్ధం నిలిపివేయాలన్న రష్యా, చైనా...

# వారి మాటలు పట్టించుకోవాల్సిన అవసరంలేదన్న అమెరికా

**ఇరాన్‌తో యుద్ధాన్ని తీవ్రతరం చేసిన అమెరికా.. దాడులు ఆపాలన్న రష్యా, చైనా విజ్ఞప్తిని తిరస్కరణ**

**ఇరాన్ అణు, సైనిక సామర్థ్యం నాశనమే లక్ష్యమని ప్రకటన.. ఇప్పటికే 2,000కు పైగా లక్ష్యాలను ఛేదించినట్లు వెల్లడి**

**యుద్ధం ఇంకా తొలిదశలోనే ఉందని స్పష్టం చేసిన పెంటగాన్**



ఇరాన్‌తో కొనసాగుతున్న యుద్ధంలో కాల్పుల విరమణ పాటించాలంటూ రష్యా, చైనా చేసిన విజ్ఞప్తులను అమెరికా తోసిపుచ్చింది. ఈ ఘర్షణ పూర్తిగా టెహ్రాన్ అణు కార్యక్రమం, సైనిక సామర్థ్యాలను లక్ష్యంగా చేసుకుని సాగుతోందని, ఇందులో ఇతరుల ప్రమేయం అవసరం లేదని స్పష్టం చేసింది. బుధవారం నాడు పెంటగాన్‌లో జరిగిన మీడియా సమావేశంలో అమెరికా యుద్ధ కార్యదర్శి పీట్ హెగ్సెత్ మాట్లాడారు. ఈ విషయంలో బీజింగ్ లేదా మాస్కోతో తాము చర్చించడం లేదని, ప్రస్తుత ఘర్షణలో వారి ప్రమేయం ఏమాత్రం లేదని ఆయన తేల్చిచెప్పారు. “వారికి నేనిచ్చే సందేశం ఏమీ లేదు.. ఈ విషయంలో వారి మాటలు పట్టించుకోవాల్సిన అవసరమే లేదు“ అని హెగ్సెత్ వ్యాఖ్యానించారు. ‘ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ‘ పేరుతో అమెరికా సైన్యం చేపట్టిన దాడులు నాలుగో రోజుకు చేరుకున్నాయి. ఈ ఆపరేషన్‌లో భాగంగా ఇరాన్ క్షిపణి వ్యవస్థలు, నౌకాదళ ఆస్తులు, సైనిక మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకుంటున్నారు. జాయింట్ చీఫ్స్ ఆఫ్ స్టాఫ్ ఛైర్మన్, జనరల్ డాన్ కెయిన్ మాట్లాడుతూ.. ఇప్పటివరకు 2,000కు పైగా లక్ష్యాలను ఛేదించినట్లు తెలిపారు. ఈ దాడుల వల్ల ఇరాన్ క్షిపణి ప్రయోగాలు 86 శాతం తగ్గాయని వివరించారు. అణు కార్యక్రమంపై ఇరాన్ నిజాయతీగా చర్చలు జరపడం లేదని తమ నిఘా వర్గాలు నిర్ధారించుకున్న తర్వాతే ఈ సైనిక చర్య ప్రారంభించినట్లు అమెరికా అధికారులు చెబుతున్నారు. ఇరాన్ వద్ద తమపైకి ఎక్కుపెట్టిన వేలాది క్షిపణులు ఉన్నాయని హెగ్సెత్ ఆరోపించారు. ఈ ఆపరేషన్ లక్ష్యం ఇరాన్ సైనిక శక్తిని నిర్వీర్యం చేయడమేనని అమెరికా స్పష్టం చేసింది. ఇరాన్ క్షిపణి, డ్రోన్ దాడులనుంచి రక్షణ కోసం సౌదీ అరేబియా, యూఏఈ, ఖతార్, బహ్రెయిన్, జోర్డాన్ వంటి మధ్యప్రాచ్య దేశాలు సహాయం అందిస్తున్నాయని పెంటగాన్ వెల్లడించింది. అయితే, ఈ యుద్ధంలో ప్రాథమికంగా పైచేయి సాధించినప్పటికీ, ఇది ఇంకా తొలిదశలోనే ఉందని అమెరికా అధికారులు హెచ్చరిస్తున్నారు. “మనం 100 గంటల యుద్ధంలో ఉన్నాం. ఇది ఇంకా చాలా ప్రాథమిక దశ“ అని జనరల్ కెయిన్ పేర్కొన్నారు.

# త్వరలోనే సింగూర్ డ్యామ్‌ను సందర్శిస్తా

పేర్కొన్నారు. హైదరాబాద్ మహానగరానికి ప్రాణాధారంగ నిలిచిన సింగూర్ ప్రాజెక్టు పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో చర్యలు తీసుకుంటుందని ఆయన తెలిపారు. స్వయంగా తాను సింగూర్ ప్రాజెక్టును సందర్శించి పరిస్థితిని పూర్తిస్థాయిలో సమీక్షిస్తానని ఆయన ప్రకటించారు. బుధవారం ఉదయం సహచర మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ధనసరి అనసూయ సితక్క,వివేక్ వెంకటస్వామి లతో కలసి డాక్టర్ బి.ఆర్.అంబెద్కర్ సచివాలయంలో ఆయన నీటిపారుదలశాఖ ఇంజినీర్లతో ఉన్నత స్థాయిలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ జంటనగరాలకు తాగునీటిని సరఫరా చేస్తూ, పరిసర ప్రాంతాలకు సాగునీరూ అందిస్తున్న సింగూర్ ప్రాజెక్టును పరిరక్షించడంతో పాటు పునరుద్ధరణ విషయంలో ఎటువంటి రాజీ ఉండబోదని ఆయన స్పష్టం చేశారు. జాతీయ ఆనకట్ట భద్రతా సంస్థతో పాటు, రాష్ట్ర అధికారుల నుంచి భద్రతా పరిస్థితిపై హెచ్చరికలు వచ్చినట్టు ఆయన పేర్కొన్నారు. ప్రమాదాలను నివారించేందుకు తక్షణ సాంకేతిక జోక్యాలు, నీటిమట్టం దిగువన అండర్‌వాటర్ పరిశీలనలు, మరమ్మత్తు పనులను వేగవంతం చేయాలని ఆయన ఆదేశించారు. సంగారెడ్డి జిల్లాలో ఉన్న సింగూర్ డ్యామ్ పై 2025 మధ్యకాలం నుండే రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని ఆయన తెలిపారు. ఆ సమయంలో నిర్వహించిన అంచనాల్లో ఎంబాంక్మెంట్‌లో చీలికలు, స్లోప్ ఎరోషన్, రివెట్‌మెంట్ నష్టం, ప్లంజ్ పూల్ సమస్యలు వెలుగులోకి వచ్చాయన్నారు. ఇవి దిగువ ప్రాంతాల్లో వరద ముప్పుకు దారితీసే అవకాశాలపై ఆందోళనలు రేకెత్తించాయన్నారు. 29.91 టీఎంసీల స్థల సామర్థ్యం గల ఈ రిజర్వాయర్ ప్రతీ సంవత్సరం హైదరాబాద్‌కు 6,7 టీఎంసీల నీటిని సరఫరా చేస్తోందని ఆయన తెలిపారు. డ్యామ్ భద్రత విషయంలో పూర్తి బలోపేతం జరిగే వరకు అధిక ప్రమాదం కలిగించే ఆపరేషన్లు నిలిపివేయాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. బండ్ దిగువన నీటిని పూర్తిగా వదలకుండా దాగి ఉన్న నష్టాలను గుర్తించేందుకు సోనార్ పరీక్షలు మరియు అండర్‌వాటర్ సర్వేలు చేపట్టి 2,3 రోజుల్లో నివేదిక సమర్పించాలని ఆయన అధికారులను ఆదేశించారు. త్వరలోనే స్వయంగా ఆనకట్టను సందర్శిస్తానని ప్రకటించిన ఆయన, ఒకే సీజన్‌లో పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు, పంటల విరామం రాకుండా చూడాలన్నారు. ఇదే సమయంలో సింగూర్ కాలువ లైనింగ్ పనుల పురోగతిని కూడా మంత్రి సమీక్షించారు. మొత్తం 13 కి.మీ.లో 9 కి.మీ. పూర్తయ్యాయి; మిగిలిన 4 కి.మీ.ను అత్యవసరంగా పూర్తి చేయాలని ఆదేశించారు. గత ఆగస్టులో నిల్వలను భద్ర పరిమితులకు కట్టడి చేసి, నియంత్రిత నీటి విడుదలలు ప్రారంభించినప్పుడు ఆనకట్టపై ముప్పు స్థాయి పెరిగిందని, డిసెంబర్ నాటికి దశలవారీగా ములుగు జిల్లాలో నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణ పక్రియను మరింత వేగవంతం చేయాలన్నారు. అదేవిధంగా పాలెం వాగు గేట్లు,రెగ్యులేటర్ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. పాలెంవాగు పరిస్థితిని క్షేత్రస్థాయిలో పర్యటించి పూర్తిస్థాయిలో అధ్యయనం చేసి నివేదికను సమర్పించాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టుల నిర్మాణాలకు గాను అవసరమైన భూసేకరణకు రాష్ట్ర ప్రభుత్వం 5,000 కోట్ల నిధులు విడుదల చేయనున్నట్లు ఆయన ప్రకటించారు. జూన్ 2 వ తేదీ వరకు భూసేకరణ పూర్తి చేయాలని నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులను వేగవంతం చేయాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అధ్యక్షతన సింగూరు ప్రాజెక్టు డ్యాం సేఫ్టీ పై రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, మైనింగ్, ఉపాధి కల్పన శాఖ, మెదక్ ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి, ఇరిగేషన్ శాఖ ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి ఈ. శ్రీధర్, ఇరిగేషన్ శాఖ ముఖ్య అధికారులు, , ఇంజనీరింగ్ శాఖ ముఖ్య అధికారులతో ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం జరిగింది. సమావేశంలో రాష్ట్రంలో ఎంతో ప్రతిష్టాత్మకమైన సింగూరు డ్యాం సేఫ్టీ పై రాష్ట్ర మంత్రులు దామోదర్ రాజనర్సింహ ఉత్తమ్ కుమార్ రెడ్డి వివేక్ వెంకటస్వామిలు చర్చించారు.

## రాహుల్ గాంధీకి మంద కృష్ణ మాదిగ లేఖ

**మాదిగ సామాజిక వర్గాన్ని కాంగ్రెస్ అణచివేస్తోందన్న మంద కృష్ణ**

**మాదిగలకు రాజ్యసభ సీటు కేటాయించాలని డిమాండ్**

**సీడబ్ల్యూసీలో ఒక్క మాదిగ కూడా లేరని విమర్శ**

కాంగ్రెస్ పార్టీ మాదిగ సామాజిక వర్గాన్ని రాజకీయంగా అణచివేస్తోందని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. తెలంగాణ నుంచి మాదిగలకు పార్లమెంట్‌లో ప్రాతినిధ్యం లేకుండా చేసేందుకు కుట్ర జరుగుతోందని ఆయన ఆరోపించారు. మాదిగలకు రాజ్యసభ సీటు కేటాయించాలని డిమాండ్ చేశారు. తెలంగాణకు చెందిన మాదిగ సామాజిక వర్గ నేతకు కాంగ్రెస్ పార్టీ తరపున రాజ్యసభ సభ్యుడిగా అవకాశం కల్పించాలని మంద కృష్ణ డిమాండ్ చేశారు. ఈ మేరకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి బహిరంగ లేఖ రాశారు. గత లోక్‌సభ ఎన్నికల్లో కూడా మాదిగలకు టికెట్లు ఇవ్వలేదని, ఫలితంగా ప్రస్తుతం పార్లమెంట్‌లో తెలంగాణ నుండి మాదిగల గొంతు వినిపించే వారే లేకుండా పోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీలో ఒక్క మాదిగ కూడా లేకపోవడం వారి పట్ల పార్టీకి ఉన్న వివక్షకు నిదర్శనమని మంద కృష్ణ విమర్శించారు. మాదిగలను కేవలం ఓటు బ్యాంకుగా చూస్తున్నారే తప్ప, పదవుల్లో తగిన వాటా ఇవ్వడం లేదని ఆయన మండిపడ్డారు.

## పరకాల నుంచే కొండా సురేఖ

# పోటీ చేస్తారు: కొండా మురళి

**పరకాల తమకు కంచుకోట అన్న కొండా మురళి**

**తన కుమార్తె సుస్మిత తనకంటే ధైర్యవంతురాలని కితాబు**

**కార్యకర్తల రక్షణే ధ్యేయంగా ఆమె పని చేస్తోందని వెల్లడి**

తెలంగాణ మంత్రి కొండా సురేఖ భర్త, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమయ్యాయి. గీసుగొండ మండలం కొమ్మాల లక్ష్మీనరసింహస్వామి జాతరలో పాల్గొన్న ఆయన, పరకాల నియోజకవర్గంపై తన పట్టును చాటుకుంటూ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. పరకాల నియోజకవర్గం తమకు కంచుకోట అని, వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కొండా సురేఖ పరకాల నుంచే పోటీ చేస్తారని ఆయన స్పష్టం చేశారు. పరకాల రాజకీయాల్లో తమ కుటుంబానిదే పైచేయి అని ధీమా వ్యక్తం చేశారు. తన కుమార్తె కొండా సుస్మిత తనకన్నా చాలా ధైర్యవంతురాలని, ఎవరినైనా ఎదిరించే సత్తా ఆమెకు ఉందని కొనియాడారు. పార్టీ కార్యకర్తలకు ఏదైనా సమస్య వస్తే సుస్మిత ఊరుకోదని, వారి కోసం ఎంతటి వారినైనా ఎదుర్కొంటుందని చెప్పారు. కార్యకర్తల రక్షణే ధ్యేయంగా ఆమె పని చేస్తోందని మురళి పేర్కొన్నారు.



## జైలు నుంచి విడుదలయిన బాల్క సుమన్

మంచిర్యాల : బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ఆదిలాబాద్ జైలు నుంచి బెయిల్‌పై విడుదలయ్యారు. మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి మున్సిపల్ ఎన్నిక సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బాల్కసుమన్ సహా బీఆర్ఎస్ నాయకులపై పెట్టిన అక్రమ కేసులోజిల్లా సెషన్స్ కోర్టు సోమవారం బెయిల్ మంజూరు చేయడంతో ఆయన బయటకొచ్చారు. బాల్క సుమన్‌తో పాటు రాజారెడ్డి, అనిల్, లక్ష్మీకాంత్ బెయిల్‌పై విడుదలయ్యారు. ఈ సందర్భంగా బాల్క సుమన్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్ ఎన్నిక సందర్భంగా క్యాతనపల్లి మున్సిపల్ ఆఫీసుకు వెళ్తుండగా పోలీసులు అడ్డుకున్నారని తెలిపారు. మంత్రి వివేక్ వెంకటస్వామి కాన్వాయ్‌ను ఎలా పంపించారని అడిగితే పోలీసులు తమపై లాఠీ చార్జి చేశారని పేర్కొన్నారు. వాళ్లు దాడి చేస్తే.. మాపైనే రివర్స్‌లో కేసు పెట్టారని మండిపడ్డారు. ఈ ఘటనలో 22 మందిపై అక్రమ కేసులు పెట్టారని చెప్పారు. క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలో కేవలం 7 స్థానాల్లో మాత్రమే గెలిచిన కాంగ్రెస్ పార్టీకి మున్సిపల్ పీఠం ఎలా వస్తుందని మండిపడ్డారు. ప్రజా తీర్పును మంత్రి వివేక్ గౌరవించడం లేదని విమర్శించారు. జిల్లాలోని కలెక్టర్ నుంచి తహశీల్దార్ వరకు ప్రతి ఒక్కరూ ప్రభుత్వ ఉద్యోగుల్లా కాకుండా విశాఖ ఇండస్ట్రీస్ ఉద్యోగులుగా పనిచేస్తున్నారని ఎద్దేవా చేశారు. క్యాతనపల్లి మున్సిపాలిటీలో వికృత క్రీడ ప్రారంభించారని బాల్క సుమన్ అన్నారు. జైలు లోపల కూడా తమను ఇబ్బంది పెట్టారని వెల్లడించారు. నిన్న హోలీ, ఇవాళ నా కొడుకు పుట్టిన రోజు.. ఈ టైమ్‌లో నన్ను ఇంట్లో లేకుండా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఎప్పుడూ కక్ష సాధింపు చర్యలకు దిగలేదని తెలిపారు. అందర్నీ కలుపుకుపోయాం తప్ప.. కక్ష సాధింపు చేయలేదని స్పష్టం చేశారు. నన్ను జైలులో పెట్టారు కదా.. ఇప్పుడు కడుపు మంట తగ్గిందని అనుకుంటున్నా అని అన్నారు. క్యాతనపల్లి మున్సిపల్ చైర్మన్ ఎన్నికను ఇప్పటికైనా సవ్యంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు.

# రాజ్యసభకు నితీశ్ కుమార్?

బిహార్ రాజకీయాలు కీలక మలుపు తిరగబోతున్నాయని తెలుస్తోంది. తాజా ప్రచారం చూస్తుంటే ఔననే అనిపిస్తోంది. బిహార్ సీఎంగా ఉన్న నితీష్ కుమార్ సీఎం పదవికి రాజీనామా చేసి, రాజ్యసభకు వెళ్లబోతున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇదే నిజమైతే బిహార్ రాజకీయాల్లో సంచలనం రేగడం ఖాయం. ప్రస్తుతం ఎన్డీయే ఆధ్వర్యంలోని ఉమ్మడి ప్రభుత్వం కొలువుదీరి ఉంది. బిహార్‌లో నితీష్ కుమార్ (జేడీయూ) సీఎంగా కొనసాగుతున్నారు. ఒప్పందంలో భాగంగా ఆయనకు సీఎం పదవి దక్కింది. కానీ, కూటమిలోని బీజేపీకి ఎక్కువ అసెంబ్లీ స్థానాలున్నాయి. 243 అసెంబ్లీ స్థానాలకుగాను ఎన్డీయేకు 202 సీట్లున్నాయి. అందులో అత్యధికంగా బీజేపీకి 89, ఆ తర్వాత జేడీయూకు 85, కూటమిలోని మిగతా పార్టీలకు 28 సీట్లు దక్కాయి. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి పదవి నుంచి నితీష్ తప్పుకొంటారనే ప్రచారం జరుగుతోంది. ఆయనను రాజ్యసభకు పంపాలని జేడీయూ, బీజేపీ భావిస్తున్నట్లు తెలుస్తోంది. పార్టీ వర్గాల నుంచి అందుతున్న సమాచారం ప్రకారం దీనికి కావాల్సిన పక్రియను ఇప్పటికే పూర్తి చేశారు. జేడీయూ కూడా దీనిపై అంగీకారం తెలిపింది. రాజ్యసభకు నితీష్ నామినేషన్ వేసేందుకు తగిన పత్రాలు కూడా సిద్ధమయ్యాయి. ఆయన సంతకం పెడితే చాలు.. నామినేషన్ వేసేందుకు రంగం సిద్ధమైంది. బిహార్ నుంచి జేడీయూ తరఫున రెండు రాజ్యసభ స్థానాలకు అవకాశం ఉంది. అందులో రామనాథ్ ఠాకూర్‌ను ఒక అభ్యర్థిగా ఖరారు చేశారు. రెండో అభ్యర్థి విషయంలో సస్పెన్స్ కొనసాగుతోంది. ఈ రెండో స్థానంలోనే నితీష్ రాజ్యసభకు వెళ్లే అవకాశం ఉంది. నితీష్ దీనికి పూర్తిగా అంగీకరిస్తే గురువారం నాడే నామినేషన్ దాఖలు చేస్తారు. ఇదే జరిగితే నితీష్ బిహార్‌లో చేపట్టబోయే మలిదశ ’సమృద్ధి యాత్ర’ వాయిదా పడొచ్చు. ఈ యాత్ర ఈ నెల 8న ప్రారంభం కావాలి. నితీష్ రాజ్యసభకు వెళ్తే సీఎం పదవికి రాజీనామా చేయాల్సి ఉంటుంది. దీంతో బిహార్‌కు కొత్త ముఖ్యమంత్రిని ఎన్నుకోవాలి. ఈసారి ఆ స్థానాన్ని కూటమిలో అత్యధిక స్థానాలున్న బీజేపీ తీసుకుంటుంది. ఆ పార్టీ అభ్యర్థి నూతన సీఎం అవుతారు. రాష్ట్ర రాజకీయాల నుంచి నితీష్ జాతీయ రాజకీయాల్లోకి అడుగుపెట్టాలనుకోవడం కూడా ఆయన రాజ్యసభకు వెళ్లాలని నిర్ణయించుకోవడానికి కారణమని తెలుస్తోంది.

# ఇరాన్‌పై ఆగని దాడులు

ప్రయోగ వేదికలు, మానవరహిత వైమానిక యంత్రాలను నాశనం చేసినట్లు పేర్కొన్నారు. ఇరాన్ ఇప్పటివరకు ఐదు వందలకుపైగా బాలిస్టిక్ క్షిపణులు, రెండు వేలకుపైగా డ్రోన్లు ప్రయోగించినట్లు తెలిపారు. మరణాల సంఖ్య వెయ్యిని దాటినట్లు ఇరాన్ వర్గాలు వెల్లడించాయి. ఇరాన్ సైనిక శక్తి గణనీయంగా దెబ్బతిన్నదని ఇజ్రాయెల్ సైన్య ప్రతినిధి ఎఫీ డెఫ్రిన్ వ్యాఖ్యానించారు. దాడులకు ప్రతిస్పందనగా ఇరాన్ కూడా తీవ్రంగా ప్రతిదాడులు ప్రారంభించింది. జెరూసలేం సహా పలు నగరాలపై క్షిపణులు ప్రయోగించింది. సౌదీ అరేబియా, ఖతర్ సహా గల్ఫ్ ప్రాంత దేశాలపై దాడులు కొనసాగించింది. దుబాయ్‌లోని అమెరికా రాయబార కార్యాలయంపై మానవరహిత వైమానిక యంత్రాలతో దాడి జరగడంతో భవనం మంటల్లో చిక్కుకుంది. సిబ్బంది సురక్షితంగా ఉన్నట్లు అమెరికా ప్రకటించింది. సౌదీలోని రస్ అనూరా చమురు శుద్ధి కేంద్రంపై మళ్లీ దాడికి యత్నించినట్లు సమాచారం. బహ్రెయిన్‌లో ఉన్న అమెరికా నౌకాదళ ఐదో దళ స్థావరంపై కూడా ఇరాన్ క్షిపణులు ప్రయోగించింది. టర్కీ గగనతలంలోకి దూసుకొచ్చిన బాలిస్టిక్ క్షిపణిని అడ్డుకున్నట్లు ఆ దేశం ప్రకటించింది. తమపై దాడులకు దిగిన అమెరికా, ఇజ్రాయెల్‌తో పాటు పశ్చిమాసియా దేశాలు తగిన మూల్యం చెల్లించాల్సిందేనని ఇరాన్ విప్లవ గార్డు హెచ్చరించింది. ప్రాంతంలోని సైనిక, ఆర్థిక వ్యవస్థలను లక్ష్యంగా చేసుకుని దాడులు కొనసాగిస్తామని స్పష్టం చేసింది. లెబనాన్‌లో పరిస్థితి ఉద్రిక్తంగానే ఉంది. బీరూట్, అరమౌన్, సాదియత్ ప్రాంతాలపై ఇజ్రాయెల్ దాడులు కొనసాగుతున్నాయి. సరిహద్దు గ్రామాల ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలిపోవాలని హెచ్చరించారు. దక్షిణ లెబనాన్‌లో వేలాది మంది ఇప్పటికే నిర్వాసితులయ్యారు. పలు ప్రాంతాల్లో జరిగిన దాడుల్లో మరణాల సంఖ్య పెరుగుతున్నట్లు అక్కడి వర్గాలు వెల్లడించాయి. పశ్చిమాసియాలో యుద్ధ మేఘాలు కమ్ముకుంటుండగా అంతర్జాతీయ సమాజం ఆందోళన వ్యక్తం చేస్తోంది.

# ఐపీఎస్‌ల సంఖ్య పెంచండి

వారి పునరావాసం, పరిహారం వంటి అంశాలపై వివరాలు అందించారు. వెనుకబడిన ప్రాంతాల్లో అభివృద్ధి పనులకు కేంద్రం నుంచి మరింత సహకారం అందించాలని ముఖ్యమంత్రి కోరారు. ఈ సమావేశంలో ముఖ్య కార్యదర్శి వి.శేషాద్రి, డీజీపీ బి.శివధర్‌రెడ్డి, అదనపు డీజీ ఇంటెలిజెన్స్ విజయ్‌కుమార్, ఎస్ఐబీ చీఫ్, ఐజీ బి.సుమతి పాల్గొన్నారు. బుధవారం ఢిల్లీకి చేరుకున్న ముఖ్యమంత్రి రాత్రి అక్కడే బస చేశారు. గురువారం హైదరాబాద్‌కు తిరిగి వెళ్లి కాంగ్రెస్ రాజ్యసభ అభ్యర్థుల నామినేషన్ కార్యక్రమంలో పాల్గొననున్నారు.

# రాజ్యసభకు వేం నరేందర్‌రెడ్డి

పార్టీ పెద్దలతో చర్చలు జరిపారు. ఏఐసీసీ అధ్యక్షుడు మీుశ్రీశ్రీఅెఝితీయబఅ ఖఫ్ఘుతీస్త్రవ, సంస్థాగత వ్యవహారాల ప్రధాన కార్యదర్శి ఖ. జ. ఎవఅబస్త్రశీజూఖశ్రీ తదితరులతో జూమ్ ద్వారా సమావేశమై అభ్యర్థుల ఎంపికపై మంతనాలు సాగించారు. ఈ సమావేశంలో ప్రధానంగా వేం నరేందర్‌రెడ్డి, దొమ్మాటి సాంబయ్య, వినయ్ కుమార్ పేర్లపై చర్చ జరిగినట్లు సమాచారం. జాతీయ నాయకత్వం ఒక దశలో వినయ్‌కుమార్ వైపు మొగ్గు చూపినప్పటికీ, రాష్ట్ర రాజకీయ సమీకరణాలు, సీనియారిటీ అంశాలను ప్రస్తావిస్తూ సీఎం రేవంత్‌రెడ్డి వేం నరేందర్‌రెడ్డి పేరును బలంగా ప్రతిపాదించినట్లు తెలిసింది. సుదీర్ఘ చర్చల అనంతరం సీఎం పట్టుదలకే అధిష్టానం గౌరవం ఇచ్చినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. చివరికి జాతీయ కోటాలో అభిషేక్ మను సింఘ్వీతోపాటు వేం నరేందర్‌రెడ్డి పేరును ఖరారు చేసింది. నిర్ణయం అనంతరం పార్టీ పెద్దలు స్వయంగా వేం నరేందర్‌రెడ్డికి ఫోన్ చేసి సమాచారం అందజేసి అభినందనలు తెలిపినట్లు తెలిసింది. అధికారిక ప్రకటన త్వరలో వెలువడనుండగా, ఖరారైన అభ్యర్థులు గురువారం తమ నామినేషన్లు దాఖలు చేయనున్నారు.

## యంగ్ ఇండియా స్కూల్స్ టెండర్లలో అవినీతి

**మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు**

హైదరాబాద్ : యంగ్ ఇండియా స్కూల్స్‌లో జరిగిన అవినీతి అంతా ఇంతా కాదు.. అన్ని ఆధారాలు ఉన్నాయి. త్వరలో అన్ని బయట పెడుతానని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. ప్రభుత్వ పనితీరుపై హరీష్ రావు మీడియాతో మాట్లాడుతూ.. యంగ్ ఇండియా స్కూల్స్‌లో ఎవరికి ఎక్కువ టెండర్లు ఇచ్చారో అన్ని ఆధారాలు ఉన్నాయన్నారు. పరిపాలనలో ముఖ్యమంత్రికి పట్టు రావడం లేదని.. మేము ప్రతిపక్షంగా సక్సెస్ అయ్యామని పేర్కొన్నారు. ఖమ్మంకు కేటీఆర్ వెళ్లారు.. ఇప్పుడు స్థలాలు ఇస్తాం.. ఇండ్లు కట్టిస్తాం అన్నారు. నేను శారదా పీఠం వెళ్లాను.. అది ఆపుతున్నాం అన్నారు. దేవాదుల ప్రాజెక్టు వెళ్లాం. వెంటనే ముఖ్యమంత్రి కూడా వెళ్లారు. హెల్త్ సిటీకి వెళ్లాం ప్రతి దానికి మేము వెళ్లాక స్పందిస్తున్నారని హరీష్ రావు మండిపడ్డారు. జర్నలిస్టుల హెల్త్ స్కీంను గాలికి వదిలేశారని.. మేము ఉన్నప్పుడు ప్రత్యేక జీవో ఇచ్చాం. ఉద్యోగులకు ఎలా ఉండేదో అలానే జర్నలిస్టులకు ఉండేదని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి మేనల్లుడి మనుషులు నియో పోలీస్‌లో అక్రమ మైనింగ్ చేస్తున్నారు. మొబైల్ క్రషింగ్ ప్లాంట్‌కు మాత్రమే నిబంధనలుండగా ఫిక్స్డ్ క్రషింగ్ ప్లాంట్ నియోపోలీస్‌లో పెట్టారు. ల్యాండ్ లీజుకు ఇస్తే 6 నుంచి 7 శాతం ఫీజు కట్టాలి.

# శ్రీ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

**13 వరకు జరుగనున్న బ్రహ్మోత్స వేడుకలు**

**6న స్వామివారి కళ్యాణోత్సవం**

**12న స్వామి వారి రథోత్సవం**

**13న జరిగే వేడుకలకు హాజరుకానున్న మఠం పీఠాధిపతి సత్యాత్మతీర్థ స్వామిజీ**





హైదరాబాద్,మార్చి 04: శ్రీ ఉత్తరాధి మఠం ప్రాంగణంలోనున్న శ్రీ వరదేశ వెంకటేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు బుధవారం అంగరంగవైభవంగా ప్రారంభమయ్యాయి. ఉదయం స్వామివారికి అంకురార్పణం, పుణ్యవచణంతో ప్రత్యేక పూజలు నిర్వహించి, యాగం చేసి బ్రహ్మోత్సవాలను వేద పండితులు ప్రారంభించారు. సాయంత్రం స్వామివారికి కాచిగూడ, లింగంపల్లి పురవీధుల్లో విశ్వక్సేన ఉత్సవాన్ని వేడుకగా నిర్వహించారు. అనంతరం జరిగిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను అలరించాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు భక్తులు శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని బ్రహ్మోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. 6వ తేదీన శుక్రవారం శ్రీ స్వామివారి కళ్యాణం, 13వ తేదీన జరిగే అవభ్రిత సనానం, పుష్పయాగం కార్యక్రమానికి ఉత్తరాధిమంఠం పీఠాధిపతి శ్రీ సత్యాత్మ తీర్థ స్వామిజీ శ్రీపాదులవారు హాజరవుతారని మఠం మేనేజర్ జయతీర్థాచార్ తెలిపారు. సంస్థాన పూజలు, 108 కళశాభిషేక పూజలు, పాదపూజ, ముద్రదారణ ఉంటుందన్నారు.



**13 వరకు బ్రహ్మోత్సవాలు**

కాచిగూడ, లింగంపల్లిలోని శ్రీ ఉత్తరాధి మఠంలో శ్రీ వరదేశ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు మఠం మేనేజర్ జయతీర్థాచార్ తెలిపారు. బ్రహ్మోత్సవ వేడుకల్లో పాల్గొనే భక్తులకు ఎలాంటి ఇబ్బందు జరగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. 5వ తేదీన గురువారం ధ్వజారోహణం, శేష వాహనంపై స్వామివారి ఊరేగింపు, ప్రతి రోజు సాయంత్రం 4 గంటల నుంచి 6 గంటల వరకు గాన సేవ, నృత్య సేవ కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. 6వ తేదీ శుక్రవారం స్వామివారి కళ్యాణోత్సవం, మోహిని అలంకారం, 7వ తేదీ శనివారం వసంతోత్సవం, సరస్వతి హోమం, సరస్వతి అలంకారం, 8వ తేది ఆదివారం శ్రీశుక్త హోమం, గజ వాహనంపై స్వామివారి ఊరేగింపు, 9వ తేదీ సోమవారం హయగ్రీవ మంత్ర హోమం, అశ్వవాహనంపై స్వామివారి ఊరేగింపు, 10వ తేది మంగళవారం నారాయణ మంత్ర హోమం, గరుడ వాహన సేవ, 11వ తేది బుధవారం పవమాన హోమం, హనుమద్ వాహన సేవ, వీనా ఏకాంతం, 12వ తేది గురువారం రథాంగ హోమం, రథోత్సవం, 13వ తేదీ గురువారం అవభ్రిత సనానం, పుష్పయాగం, ధ్వజా అవరోహణం తదితర కార్యక్రమాలు ఉంటాయి.



## కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో బి. ఆర్. ఎస్ పార్టీకి షాక్ తగిలింది

కుత్బుల్లాపూర్, మార్చ్ 4(వాయిస్ టుడే): సీనియర్ నాయకులు, మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లా మత్స్య శాఖ ,కో-ఆపరేటివ్ చైర్మన్ మన్నే రాజు బి ఆర్ ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల పట్ల వారికీ ఆకర్షితులై ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు ఈ సందర్భంగా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి మరియు టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి ఆధ్వర్యంలో, గౌరవనీయులు టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ మరియి డీసీసీ అధ్యక్షులు తోటకూర వజ్రేశ్ యాదవ్ సమక్షంలో ఆయనకు పార్టీ కండువా వేసి ఘనంగా ఆహ్వానించారు ఈ పరిణామం కుత్బుల్లాపూర్ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. ఈ కార్యక్రమం లో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా గ్రంధాలయం చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, కే .ఎం గౌరీష్, లక్ష్మ రెడ్డి, రషీద్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బట్ట పాల కృష్ణ, సిద్దనోల సంజీవరెడ్డి , మైసి శ్రీనివాస్, బైరీ ప్రశాంత్ గౌడ్, ఆలేటి శ్రీనివాస్ రావు, ముత్యం రెడ్డి పాల్గొన్నారు.



## 8000 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్‌ను వెంటనే విడుదల చేయాలి

**బీసీ సంఘం నాయకులు నీలా వెంకటేష్, పగిళ్ల సతీష్, ఆంజనేయులు గౌడ్ డిమాండ్**

హైదరాబాద్:మార్చి 04;(వాయిస్ టూ డే): 8000 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ ను వెంటనే విడుదల చేయాలని, స్కాలర్షిప్ల పెంచాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నీల వెంకటేష్ డిమాండ్ చేశారు. విద్యానగర్లోని బీసీ భవన్ లో పగిళ్ల సతీష్ , తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆంజనేయులు గౌడ్ మరియు బీసీ నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫీజు రియంబర్స్మెంట్ పై ప్రభుత్వ మొండి వైఖరిని నివసిస్తూ మార్చ్ 6 న కలెక్టరేట్ల ముట్టడి చేపడుతున్నామని తెలిపారు. కళాశాలలో విద్యార్థులు ఫీజులు కట్టలేక విద్యకు దూరమయ్యే పరిస్థితి నెలకొని ఉందని మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ..నేడు ఆర్. కృష్ణయ్య పోరాట ఫలితంగా బీసీ విద్యార్థులు విద్యను కొనసాగిస్తున్నారు.కాబట్టి ప్రభుత్వం వెంటనే ఫ్లీజ్ రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని కోరారు.

## సూచనల కంటే సలహాలే మేలు

**మార్గదర్శి వికాసాభివృద్ధి కార్యక్రమం(ఎండీపీ)లో స్పష్టీకరించిన నిపుణులు**



పటాన్ చెరు (వాయిస్ టుడే న్యూస్) : విద్యార్థు(మెంటీ)లకు మార్గదర్శి (మెంటార్)గా వ్యవహరించే అధ్యాపకులు, వారికి సూచనలు ఇవ్వడం కంటే సలహా పూర్వకంగా చెప్పడమే మేలని నిపుణులు అభిప్రాయపడ్డారు. హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో మూడు రోజుల మెంటర్ డెవలప్ మెంట్ ప్రోగ్రామ్ (ఎండీపీ) బుధవారం ఆరంభమైంది. ఈ కార్యక్రమాన్ని ప్రొఫెసర్ పి.సరిత, డాక్టర్ రోజీనా మాథ్యూల నేతృత్వంలో, గీతం కెరీర్ గైడెన్స్ సెంటర్ (జీసీజీసీ)లోని కౌన్సెలింగ్ అండ్ మెంటరింగ్ (సీసీ అండ్ ఎం) సీనియర్ డైరెక్టర్ ప్రొఫెసర్ కె.వి. ఉమాదేవి పర్యవేక్షణలో దీనిని నిర్వహిస్తున్నారు.

గీతంలోని మార్గదర్శక పర్యావరణ వ్యవస్థను (మెంటరింగ్ ఎకోసిస్టమ్) బలోపేతం చేయడానికి ఈ శిక్షణను ఏర్పాటు చేయగా, మూడు ప్రాంగణాలకు చెందిన దాదాపు 210 మంది అధ్యాపకులు ఇందులో పాల్గొంటున్నారు. గతంలో, టాలెంట్ మెట్రిక్స్ సంస్థ సహకారంతో ఐదుసార్లు ఈ కార్యక్రమాన్ని నిర్వహించి, గీతం మూడు ప్రాంగణాలలోని దాదాపు 1400 అధ్యాపకులకు సమిష్టిగా శిక్షణ, సర్టిఫైడ్ మెంటర్లుగా గుర్తింపును ఇచ్చారు.

25 ఏళ్లకు పైగా అనుభవం కలిగిన మేనేజ్ మెంట్ కన్సల్టింగ్, టాలెండ్ ట్రాన్స్ ఫర్మేషన్ సంస్థ టాలెంట్ మెట్రిక్స్, అంచనా, అభివృద్ధి పద్ధతులలో లోతైన నైపుణ్యాన్ని గడిచింది. ఈ సంస్థ మనదేశమంతటా ప్రముఖ కార్పరేట్లతో భాగస్వామ్యం కలిగి ఉండడమే గాక, నాయకత్వ అభివృద్ధి, సామర్థ్య మెరుగుదలకు గణనీయంగా దోహదపడుతోంది. ప్రస్తుత శిక్షణ కార్యక్రమాన్ని అనుభవజ్ఞులైన నిపుణులు రవీంద్రనాథ్ మోక్షగుండం, శ్రీనివాస్ గొట్టుముక్కల నిర్వహిస్తున్నారు. మెంటరింగ్, నాయకత్వ అభివృద్ధి, సంస్థాగత పరివర్తనలో వీరికి మూడు దశాబ్దాలకు పైగా అనుభవం ఉంది. అధ్యాపక మార్గదర్శకులను అధునాతన మార్గదర్శక నైపుణ్యాలు, ప్రభావవంతమైన కమ్యూనికేషన్ వ్యూహాలు, విద్యార్థుల విద్యా, వృత్తిపరమైన, వ్యక్తిగత వృద్ధికి తోడ్పడే ఆచరణాత్మక సాధనాలతో సన్నద్ధం చేసేలా ఈ మూడు రోజుల కార్యక్రమాన్ని రూపొందించారు. గీతం మెంటర్ కోఆర్డినేటర్లు డాక్టర్ విష్ణు నందిమల్ల, డాక్టర్ ఎం.విన్యాస్, డాక్టర్ వి.బి.తుషార్, డాక్టర్ బి.జ్యోతి, డాక్టర్ ప్రవీణ్ కుమార్, డాక్టర్ జి.వి.రమ్య ఈ ఎండీపీని సమన్వయం చేస్తున్నారు. ఇటువంటి నిర్మాణాత్మక చొరవల ద్వారా, గీతం అధ్యాపకులను ప్రభావవంతమైన మార్గదర్శకులుగా తీర్చిదిద్దడం ద్వారా సమగ్ర విద్యార్థి అభివృద్ధికి తన నిబద్ధతను బలోపేతం చేస్తూనే ఉంది.



## రంగుల లోకంలో పటాన్చెరు.. హోలీ వేడుకల్లో సందడి చేసిన ఆదిత్యరెడ్డి....

పటాన్ చెరు (వాయిస్ టుడే న్యూస్) : పట్టణంలో హోలీ సంబురాలు అంబరాన్నంటాయి. రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రోటోకాల్ చైర్మన్ ఆదిత్యరెడ్డి వేర్వేరు కాలనీల్లో జరిగిన వేడుకల్లో పాల్గొని సందడి చేశారు. సాయిరాం కాలనీలో రవి ఆహ్వానం మేరకు, అలాగే సీతారామ్ పురం కాలనీలో జయకిషన్, టీంకు బృందం ఆహ్వానం మేరకు, మరియు ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన హోలీ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. యువతీ యువకులు, చిన్నారులతో కలిసి రంగులు చల్లుకుంటూ ఆనందంగా గడిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. హోలీ పండుగ ప్రేమానురాగాలకు ప్రతీక అని, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. చిన్నా, పెద్ద తేడా లేకుండా ఎంతో సంతోషంగా జరుపుకునే పండుగ హోలీ అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాలనీవాసులు, ప్రజలు, మరియు యువజన కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఎన్ఆర్ లక్ష్మణ్ రావు నేతృత్వంలో హోలీ వేడుకలు

హైదరాబాద్, మార్చి 04: బజరంగ్ సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ఆర్ లక్ష్మణ్ రావు ఆధ్వర్యంలో బుధవారం పబ్లిక్ గార్డెన్స్‌లో వాకర్స్ అసోసియేషన్ సభ్యులతో కలిసి హోలీ పండుగ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. సాంప్రదాయ రంగులు చల్లు కుని పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుక వివిధ వయసుల పౌరులలో కమ్యూనిటీ బంధం మరియు సాంస్కృతిక ఐక్యతను నొక్కి చెప్పింది. కిషన్ గుంజ్ నాలా ప్రాంతం లో స్థానిక నివాసితులతో కలసి ఆయన హోలీ జరుపుకున్నారు. సమాజ సంబంధాలను బలోపేతం చేయడం మరియు అట్టడుగు స్థాయిలో పండుగ స్ఫూర్తిని పంచుకోవడంపై దృష్టి ఆయన దృష్టి సారించారు. ఈ సందర్భంగా ఎన్. ఆర్. లక్ష్మణ్ రావు మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజలకు తన హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు. సమాజంలో ఐక్యత, సామరస్యం, సామూహిక వేడుక యొక్క ప్రాముఖ్యతను ఆయన హైలైట్ చేశారు.



## బొంగునూరి కిషోర్ రెడ్డి ఆధ్వర్యంలో బీకేఆర్ ఫౌండేషన్ నుంచి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నుల పంపిణీ

కుత్బుల్లాపూర్ మార్చ్ 4 (వాయిస్ టుడే ): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని దుండిగల్ గాగిల్లాపూర్ మల్లంపేట్ బౌరంపేట్ బహదూర్ పల్లి ప్రభుత్వ పాఠశాలలోబి పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ పెన్నులను పంపిణీ చేసిన బి కే ఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు లిబొంగునూరి కిషోర్ రెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సంవత్సరం 10వ తరగతి తరగతి పరీక్షలు రాయబోతున్న విద్యార్థిని విద్యార్థులకు ముందుగా శుభాకాంక్షలు తెలియజేశారు ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలు సాధించిన వారికి తమ ట్రస్ట్ ద్వారా బహుమతులు ఆర్థిక ప్రోత్సాహం అందజేస్తామని తెలియజేశారు అదేవిధంగా మధ్యతరగతి పేద విద్యార్థులకు అండగా ఉండి వారి చదువుకు అన్ని విధాల బికేఆర్ ట్రస్ట్ అండగా ఉంటుందని తెలియజేశారు విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించి విద్యార్థుల సమస్యలు తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు నవీన్ రెడ్డి మాజీ సర్పంచ్ కావలి గణేష్ మల్లేష్ యాదవ్ ఏఆర్ సాధు యాదవ్ బెంబిడి మహేందర్ రెడ్డి విజయ్ గౌడ్ వేణు కుమార్ శ్రీనివాస్ శ్రీకాంత్ రెడ్డి. పిట్ల శ్రీనివాస్ ముదిరాజ్ మరియు పాల్గొన్నారు.



## అధైర్య పడవద్దు.... ఆదుకుంటాం

**బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్**

కుత్బుల్లాపూర్ మార్చ్ 4 (వాయిస్ టుడే ): బాచుపల్లి ప్రధాన రహదారిలోని కేజీఆర్ కన్వెన్షన్ వద్ద గల బాచుపల్లి ప్రధాన రహదారి పక్కన గల ఫర్నిచర్ దుకాణాలలో అర్ధరాత్రి సంభవించిన అగ్ని ప్రమాదంతో రోడ్డున పడ్డ ఫర్నిచర్ షాప్ బాధితులను, సంఘటన స్థలాన్ని బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ పరామర్శించి బాధితులను ఓదార్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.జీవనోపాధి కోసం చిన్న చిన్న దుకాణాలను ఏర్పాటుచేసి వ్యాపారాలు నిర్వహిస్తున్న వీరికి ఇలాంటి ఆకస్మాత్తు ప్రమాదాలు తీవ్ర ఆస్తి నష్టాన్ని కలిగించాయని, జిల్లా ఉన్నతాధికారులతో ఘటనపై చర్చించి బాధితులకు నష్టపరిహారం అందేలా చర్యలు చేపట్టి వారిని అందుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ ధన్ రాజ్ యాదవ్, పార్టీ అధ్యక్షులు రంగారాయ ప్రసాద్, మాజీ కార్పొరేటర్ రవికిరణ్, గాజుల సుజాత, స్థానిక నాయకులు సాంబశివరెడ్డి, శ్రీకర్ గుప్తా, ప్రదీప్, వైఎస్, కురుమూర్తి, అంజన్ కుమార్, రవీందర్ బాబు, జయరాజ్, మహిళా నాయకురాలు లలితా రెడ్డి, క్రిష్ణ మంజరి తదితరులు పాల్గొన్నారు.

## రంగ్ మిలంగ్ హోలీ ఈవెంట్ కార్యక్రమంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ

కుత్బుల్లాపూర్ మార్చ్ 4 (వాయిస్ టుడే ): మైసమ్మగూడాలోని కాలేజ్ గ్రౌండ్స్ లో జరిగిన రంగ్ మిలంగ్ ఈవెంట్ కార్యక్రమంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శీతాకాలం ముగింపు మరియు చెడుపై మంచి విజయానికి గుర్తుగా మార్చ్ నెలలో జరుపుకునే ఒక శక్తివంతమైన, పురాతన హిందూ పండుగ హోలీ. "రంగుల పండుగ" అని పిలువబడే ఈ పండును రంగులు పూసుకుంటూ జరుపుకుంటారు. ఈ పండుగ ఆనందకరమైన వాతావరణానికి ప్రసిద్ధి చెందింది మరియు హోలీ పండుగ అంటే అందరం కలిసి ప్రేమను పంచుకోవడానికి ఒకచోట అందరిని చేర్చుతుందని చెప్పారు. శాంతియుతంగా కార్యక్రమాన్ని జరుపుకొవాలి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, దుండిగల్ సర్కిల్ జనరల్ సెక్రటరీ కొల్తూర్ మల్లేష్ ముదిరాజ్, మరియు నాయకులు ఈవెంట్ మేనేజింగ్ సభ్యులు పాల్గొన్నారు.





## హోలీ వేడుకల్లో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

పటాన్ చెరు (వాయిస్ టుడే న్యూస్) : పటాన్ చెరులో హోలీ పర్వదినం పురస్కరించుకొని పటాన్చెరులో నిర్వహించిన హోలీ వేడుకల్లో పటాన్చెరు శాసన సభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి గారు పాల్గొన్నారు. రంగులు చల్లుకుంటూ శుభాకాంక్షలు తెలియజేశారు. బీరంగూడకు చెందిన కుమవత్ మార్వాడి సమాజం ఆధ్వర్యంలోని బృందం ఎమ్మెల్యే జిఎంఆర్ ను కలిసి తమ సాంప్రదాయ పద్ధతిలో హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ హోలీ పండుగ మనందరి జీవితాలలో ఐక్యత, ప్రేమ, ఆనందం నింపాలని అన్నారు. నియోజకవర్గ ప్రజలందరికీ హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు.




## రంగుల లోకంలో రుద్రారం 24వ వార్డు కాలనీవాసులు

### హోలీ వేడుకల్లో సందడి చేసిన ఇస్నాపూర్ మున్సిపాలిటీ 24వ వార్డ్ కౌన్సిలర్ మెలిమెలి లతా వెంకటేష్....

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : ఇస్నాపూర్ మున్సిపాలిటీ 24 వార్డ్ కాలనీలో ఘనంగా హోలీ సంబురాలు అంబరాన్ని అంటాయి ఈ వేడుకల్లో వార్డు కాలనీ సభ్యులు మహిళలు పాల్గొని సందడి చేశారు. కౌన్సిలర్ లత వెంకటేష్ ఆహ్వానం మేరకు తన నివాసంలో ఏర్పాటు చేసిన హోలీ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. యువతీ యువకులు, చిన్నారులతో కలిసి రంగులు చల్లుకుంటూ ఆనందంగా గడిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. హోలీ పండుగ ప్రేమానురాగాలకు ప్రతీక అని, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. చిన్నా, పెద్ద తేడా లేకుండా ఎంతో సంతోషంగా జరుపుకునే పండుగ హోలీ అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక స్థానిక 24వ కౌన్సిలర్ లతా వెంకటేష్, కాలనీవాసులు, ప్రజలు, మరియు యువకులు నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

యాదగిరిగుట్ట మార్చి 4: మండల కేంద్రంలోని PM SHRI ZPHS B యాదగిరిగుట్టలో బుధవారం రోజున ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం జరుపుకున్నారు. బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ప్రధానోపాధ్యాయురాలు మరియు మండల విద్యాశాకాధికారి శ్రీమతి కే శరత్ యామిని తమ అధ్యక్షోపన్యాసంలో విద్యార్థుల ఉద్దేశిస్తూ ఈరోజు విద్యార్థులు ఉపాధ్యాయులుగా, ప్రధానోపాధ్యాయులుగా మారి పాఠాలు చెబుతూ వివిధ హోదాలలో ప్రజాప్రతినిధులుగా, అధికారులుగా పాఠశాల నిర్వహణ బాధ్యతలను నిర్వహించడం ద్వారా బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగడానికి మరియు ఉపాధ్యాయుల కష్టాన్ని అర్థం చేసుకోవడానికి సహాయపడుతుందని తెలియజేశారు. పాఠశాలల్లో విద్యార్థులకు క్రమశిక్షణ,నాయకత్వ లక్షణాలను పెంపొందించేందుకు స్వయం పరిపాలన దినోత్సవం ఎంతో ఉపయోగంగా ఉంటుందని తెలియజేశారు. స్వయం పరిపాలన దినోత్సవ నిర్వహణ కమిటీ సభ్యులుగా ఎం.ఫీబా, ఎం.నీరజ, పి.రాధిక, ఎస్. విజయ రాణి, సిహెచ్.అర్జున్ లు వ్యవహరించారు. నేటి స్వపరిపాలన దినోత్సవం లో ప్రధానోపాధ్యాయురాలుగా కే.శ్రావణి, కలెక్టర్ గా జి.గీతిక, అడిషనల్ కలెక్టర్గా ఎస్.అర్చన, డీఈవోగా డి.దుర్గాభవాని, డిప్యూటీ డీఈవోగా ఎస్.వైష్ణవి, ఎమ్మెల్యేగా ఏ.నందిని, మున్సిపల్ చైర్పర్సన్గా కే .మణిదీప్, ఏ ఏ పీసీ చైర్మన్ సిహెచ్.చరణ్, ఎంఈఓగా వై నవ్యలు చక్కగా బాధ్యతలు నిర్వర్తించారు. ఈ కార్యక్రమంలో చింతోజు శ్రవణ్ కుమార్, ఎన్.ఉదయశ్రీ, టి.జ్యోతి, ఏం.బేబీ రాణి, బి.సుజాత, ఎండి. సైద్ఖాన్, బి.బాలరాజ్, ఎస్.లలితలు ఉత్సాహంగా పాల్గొన్నారు.



## హోలీ వేడుకల్లో పాల్గొన్న జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్

జూబ్లీహిల్స్ 4 మార్చ్ (వాయిస్ టుడే ): యూసుఫ్ గూడాలోని కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో హోలీ పండుగ వేడుకలు ఆనందోత్సాహాలతో ఘనంగా నిర్వహించబడ్డాయి..బిఈ సందర్భంగా జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్ పార్టీ అనుచరులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి పరస్పరం రంగులు పూసుకుంటూ హోలీ పండుగను ఉత్సాహంగా జరుపుకున్నారు..రంగుల సందడి మధ్య సంతోషాలుపంచుకుంటూ, ఐక్యతకు నిదర్శనంగా నిలిచిన ఈ వేడుకల్లో ఎమ్మెల్యే ప్రతి ఒక్కరితో ఆత్మీయంగా మెలిగి, అందరికీ హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు..

# మాదిగల పేరుపై కాసిం నిర్వహిస్తున్న సన్మాన కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్‌కి సంబంధం లేదు

### మాదిగ జాతిపై కుట్రలు చేస్తున్న ప్రొఫెసర్ కాశీం కబర్దార్...

### ప్రొఫెసర్ కాశీం జాతి ద్రోహి ఎమ్మెస్ ఎఫ్...



సికింద్రాబాద్, మార్చ్ 04 (వాయిస్ టుడే ప్రతినిధి): మాదిగ ఉద్యోగుల పేరు పై ప్రొఫెసర్ కాసిం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చేయబోతున్న సన్మాన కార్యక్రమం కు మందకృష్ణ మాదిగ కి, ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి ఎలాంటి సంబంధం లేదని ఎమ్మెస్ ఎఫ్ నాయకులు తెలియజేశారు. ఈ మేరకు బుధవారం ఆర్ట్స్ కళాశాల ఆవరణలో ఎంఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెస్ ఎఫ్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ చిప్పలపల్లి సోమశేఖర్ మాదిగ, రాష్ట్ర అధ్యక్షులు సందే కార్తీక్ మాదిగ, రాష్ట్ర అధికార ప్రతినిధి డా.కొమ్ము శేఖర్ మాదిగలు మాట్లాడుతూ.. ఇది ముమ్మాటికి కొంతమంది స్వార్థపూరిత ఆలోచన మాత్రమేనన్నారు. వర్గీకరణ పేరు పెట్టి మందకృష్ణ మాదిగ కి మాదిగ ఉద్యోగులకు చెప్పకుండా కృతజ్ఞత చెప్పడానికి ప్రొఫెసర్ కాశీం ఎవరని ప్రశ్నించారు. ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ కాసిం మాదిగ జాతి పై కుట్రలు చేస్తున్నారని, జాతి ద్రోహి ప్రొఫెసర్ కాసిం అని, ఖబర్దార్ ఖాసీం అంటూ ఎంఎస్ ఎఫ్ హెచ్చరించింది. మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఉద్యమానికి సంబంధించిన ఏ విభాగంలో నూ ప్రొఫెసర్ కాసిం సభ్యుడేకానీ వ్యక్తి అని అన్నారు. కాశీం ఇవాళ ప్రొఫెసర్ గా ఉద్యోగం పొందాడంటే దానికి ప్రధాన కారణం మందకృష్ణ మాదిగ అని, అనేక వేదికల మీద కాశీం చెప్పారనీ గుర్తు చేశారు. ప్రో. కాశీం మీద గత ప్రభుత్వాలు కేసులు పెట్టి జైలుకు పంపితే బయటకు తీసుకొచ్చింది, తన ప్రాణాలకు కుటుంబానికి రక్షణ కవచంగా నిలబడ్డది మందకృష్ణ మాదిగ అని చెప్పుకొచ్చారు. కృతజ్ఞత మరిచి మందకృష్ణ మాదిగ కి మాదిగ జాతికి వెన్నుపోటు పొడుస్తూ రేవంత్ రెడ్డి దగ్గర జాతి ఆత్మ గౌరవాన్ని తాకట్టు పెడుతూ ద్రోహిగా మారాడని ఆవేదన వ్యక్తం చేశారు.

జనాభా దామాషా ప్రకారం మాదిగలకు రావలసిన రిజర్వేషన్ల వాట ఇవ్వలేదని ప్రభుత్వంతో ఏకీభవించకుండా, గత నోటిఫికేషన్లకు కూడా వర్గీకరణ అమలు చేయకుండా వేలాదిమంది మాదిగ నిరుద్యోగులకు జరిగిన అన్యాయం పట్ల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంతో తీవ్ర అసంతృప్తితో ఉన్న మందకృష్ణ మాదిగ నిర్ణయాన్ని కాదని, వర్గీకరణ పేరుతో ప్రొఫెసర్ కాసిం, ముఖ్యమంత్రి కి కృతజ్ఞత చెప్పడం అంటే స్వప్రయోజనం కోసం బానిస చర్య మాదిగ జాతికి ద్రోహం అవుతుందే తప్ప మేధావితనం కాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం, రేవంత్ రెడ్డి దగ్గర మాదిగ జాతి ఆత్మగౌరవాన్ని తాకట్టు పెడుతున్నారని, ప్రొఫెసర్ కాశీం జాతి ద్రోహి అని దుయ్యబట్టారు. మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఎంతో మంది మాదిగ జాతి బిడ్డలు అనేక త్యాగాలకు వెనకాడకుండా ప్రాణ త్యాగాలు, జైలు జీవితాలు, లాఠీ దెబ్బలు, కుటుంబాలను జీవితాలను పణంగా పెట్టి సుదీర్ఘ పోరాటంతో సాధించుకున్న దే ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అని, ఎ పాలకుని దయ దక్షిణ్యాల తో రాలేదని, ఎమ్మార్పీఎస్ పోరాటంతో నే ఎస్సీ వర్గీకరణ సాధించుకుందన్నారు. ఈ సమావేశంలో ఎంఎస్ఎఫ్ జాతీయ కార్యదర్శి డాక్టర్ పల్లెర్ల సుధాకర్ మాదిగ, జాతీయ ఉపాధ్యక్షులు తోకల చిరంజీవి మాదిగ, రాష్ట్ర కార్యదర్శి బైరపోగు శివకుమార్ మాదిగ, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు జనపాల మహేష్ మాదిగ, రాష్ట్ర నాయకులు ఎడవెల్లి అజయ్ మాదిగ, ఉస్మానియా యూనివర్సిటీ నాయకులు దావు ఆదిత్య మాదిగ,హరి ప్రసాద్ మాదిగ, నంబి మాదిగ తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి ఒక్కరి జీవితంలో సుఖసంతోషాలు రంగులు వికసించాలి

### ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి...

### ఎమ్మెల్యే మల్లారెడ్డి క్యాంపు కార్యాలయంలో ఘనంగా హోలీ వేడుకలు

### డప్పుకొట్టి, స్టెప్పులేసిన మల్లారెడ్డి

సికింద్రాబాద్, మార్చ్ 04 (వాయిస్ టుడే ప్రతినిధి): హోలీ పండుగ మత సామరస్యానికి, స్నేహభావానికి ప్రతీకగా ప్రతి ఒక్కరూ జరుపుకోవాలని, ప్రతి ఒక్కరి జీవితాలలో సుఖసంతోషాల రంగులు వికసించాలని మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి ఆకాంక్షించారు. ఈ మేరకు బుధవారం హోలీ పండుగను పురస్కరించుకొని బోయినపల్లిలోని ఆయన క్యాంపు కార్యాలయంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, చిన్నారులతో కలిసి ఘనంగా హోలీ సంబరాలు జరుపుకున్నారు. చిన్నారులు, కార్యకర్తలతో కలిసి రంగులు చల్లుకొని, డప్పుకొట్టి స్టెప్పులేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతి పండగ కులమతాలకతీతంగా జరుపుకుంటూ ఐక్యతను చాటిచెప్పాలన్నారు. తాను యువతకు ఆదర్శమని చెప్పారు. సంస్కృతి సంప్రదాయాలు ప్రతిబింబించేలా ప్రతి ఒక్కరు పండగలు జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బోయినపల్లి మార్కెట్ మాజీ చైర్మన్ టి.ఎన్. శ్రీనివాస్, మాజీ బేవరేజెస్ కార్పొరేషన్ చైర్మన్ గజ్జల నగేష్, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి, మాజీ బోర్డు సభ్యులు పాండు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



**కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ సభ్యురాలు బానుక నర్మదా మల్లికార్జున్ నివాసం వద్ద హోలీ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. నాయకులు, కుటుంబ సభ్యులతో కలిసి రంగులు చల్లుకుంటూ, స్టెప్పులేశారు.ఈ వేడుకల్లో బిజెపి సీనియర్ నాయకులు బానుక మల్లికార్జున్, బి.ఎన్ శ్రీనివాస్ పాల్గొన్నారు.**

– సికింద్రాబాద్, (వాయిస్ టుడే ప్రతినిధి)



**హోలీ పండుగ పురస్కరించుకొని ఇందిరా పార్క్ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ముషీరాబాద్ శాసనసభ్యులు ముఠాగోపాల్ పాల్గొని వాకర్స్ కి హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మీడియా ఇంచార్జ్ ముచ్చుకుర్తి ప్రభాకర్, అధ్యక్షుడు సుధాకర్ యాదవ్, ఉపాధ్యక్షుడు ప్రభాకర్ యాదవ్, శ్రీనివాస్ ముదిరాజ్, నరేందర్, బాలరాజు గౌడ్, రామచందర్ తదితరులు పాల్గొన్నారు.**

– సికింద్రాబాద్, (వాయిస్ టుడే ప్రతినిధి)



లోయర్ ట్యాంక్ బండ్ ఇందిరా పార్క్ లో వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన హోలీ వేడుకల్లో పాల్గొన్న మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ..

## నాచారం హెచ్ఎంటీ నగర్‌లో హోలీ సంబరాలు

### మేడ్చల్ అర్బన్ జిల్లా బీజేపీ అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్



నాచారం (వాయిస్ టుడే):నాచారం హెచ్ఎంటీ నగర్ డివిజన్ పరిధిలోని మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్ నివాసం వద్ద హోలీ పండుగ అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో స్థానిక నాయకులు, కార్య కర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు. మంజులవాణి, రాజిరెడ్డి, నర్సింహారెడ్డి, నవీన్, పార్వతి, అరుణ, కళావతి తదితరులు ఉన్నారు.

## వైద్యం అందించే విషయం పట్ల నిర్లక్ష్యం చేయవద్దు

### ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్...



సికింద్రాబాద్, మార్చ్ 04 (వాయిస్ టుడే ప్రతినిధి): అనారోగ్యంతో బాధపడుతున్న వారికి వైద్యం అందించే విషయంలో నిర్లక్ష్యం చేయవద్దని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఈ మేరకు బుధవారం వెస్ట్ మారేడ్ పల్లి లోని క్యాంప్ కార్యాలయంలో సనత్ నగర్ నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన ముగ్గురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి విడుదలైన 5.60 లక్షల రూపాయల ఆర్థిక సహాయం మంజూరు పత్రాలను (ఎల్ ఓ సి) అందజేశారు. సనత్ నగర్ డివిజన్ ఎస్ ఆర్ టి కి చెందిన అజయ్ చౌహాన్ కు 3.50 లక్షల రూపాయలు, బేగంపేట డివిజన్ భగవంతా పూర్ కు చెందిన శ్రీనివాస్ రెడ్డికి ఒక లక్ష, బన్సీలాల్ పేట డివిజన్ మేకలమండి కి చెందిన సుశీల కు 1.10 లక్షల రూపాయలు చొప్పున మంజూరు కాగా, పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందుల కారణంతో మెరుగైన వైద్యం అందించడంలో నిర్లక్ష్యం వహిస్తే తీరని నష్టం జరుగుతుందని, సకాలంలో మెరుగైన వైద్యం అందించేలా చూడాలని చెప్పారు. అందుకు ముఖ్యమంత్రి సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. అనేకమంది ముఖ్యమంత్రి సహాయనిధి నుండి ఆర్థిక సహాయం పొంది మెరుగైన చికిత్స చేయించుకున్నారని వివరించారు. ముఖ్యమంత్రి సహాయ నిధిని సద్వినియోగం చేసుకున్న వారు తమ పరిసరాలలో అవసరమైన వారు ఉపయోగించుకునేవిధంగా అవగాహన కల్పించాలని అన్నారు. కార్యక్రమంలో సనత్ నగర్ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు కొలన్ బాల్ రెడ్డి, నాయకులు శ్రీహరి, రాజేష్ ముదిరాజ్, ఆరీఫ్ తదితరులు ఉన్నారు.



## మహిళా కమిషన్కు బిసి ఎస్సి ఎస్టి జేఏసీ వినతి

సికింద్రాబాద్, మార్చ్ 04 (వాయిస్ టుడే ప్రతినిధి): నాగర్ కర్నూల్ కుమ్మెర గ్రామంలో జరిగిన ఘటనలో బాధితులకు ఇంతవరకు న్యాయం జరగలేదని, తక్షణమే తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ చొరవ తీసుకొని బాధిత మహిళలకు న్యాయం చేయాలని, నిందితులను అరెస్టు చేయాలని తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ సెక్రటరీ కి బీసీ,ఎస్సీ, ఎస్టీ జేఏసీ ఆధ్వర్యంలో జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ, ఎస్సీ ,ఎస్టీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు తోట్ల రాఘవేంద్ర ముదిరాజ్, పిఓడబ్ల్యూ కన్వీనర్ సంధ్య , బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ ఉపాధ్యక్షులు రాసాల వినోద్ యాదవ్, హరప్ప మహారాజ్, నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు సాయి మహారాజ్,ఈశ్వర్, తదితరులు పాల్గొన్నారు.



## చోరీకి పాల్పడిన ఇద్దరు నిందితుల అరెస్ట్

సికింద్రాబాద్, మార్చ్ 04 (వాయిస్ టుడే ప్రతినిధి): కుటుంబంతో సహా ఊరికి వెళ్లి వచ్చేసరికి ఇంటి తలుపులు పగలగొట్టి ఇంట్లోని నగలు, నగదు తో పాటుగా వస్తువులను దొంగలించిన ఇద్దరు నిందితులను ఉస్మానియా యూనివర్సిటీ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ మేరకు బుధవారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఏసిపి జగన్ వివరాలు వెల్లడించారు. ఫిర్యాదు దారుడు సంక్రాంతి సందర్భంగా తన కుటుంబంతో స్వగ్రామానికి వెళ్లి తిరిగి వచ్చేసరికి ఇంటి తలుపులు పగులగొట్టి నగలు, నగదు, ఎలక్ట్రానిక్ వస్తువులు దొంగిలించినట్లు గుర్తించారనీ, దొంగిలించిన ఆస్తిలో వెండి పాదసరాలు, వెండి పాత్రలు, బంగారు ఉంగరాలు, చెవిపోగులు, గొలుసులు, హెచ్పీ ల్యాప్టాప్, రియల్మీ మొబైల్ ఫోన్, బోట్ స్పీకర్, వివిధ బ్రాండ్ల గడియారాలు, రూ.2.30 లక్షల నగదు ఉన్నట్లు ఫిర్యాదు చేశారన్నారు. మొత్తం దొంగిలించిన ఆస్తి విలువ సుమారు రూ.5.92 లక్షలుగా అంచనా వేశారు. డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ నేతృత్వంలో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటుచేసి నిందితులు సూరాపురం సాయి హర్షవర్ధన్ (27), సల్మాన్ ఖాన్ (37) లుగా గుర్తించి ఈనెల 4న వారిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. వీరిపై గతంలోనూ పలు దొంగతన కేసులు ఉన్నట్లు తెలిపారు. నిందితుల వద్ద నుండి సుమారు 45 తులాల వెండి, 3.5 గ్రాముల బంగారం సహా పలు వస్తువులను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. కేసు దర్యాప్తు కొనసాగుతోందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో సీఐ మహేష్ గౌడ్, డీఐ లెనిన్ బాబు పాల్గొన్నారు.



## రాష్ట్ర మున్నూరు కాపు సంఘం (పటేల్స్) యూత్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా టీ రాజ్ కుమార్ నియామకం

సికింద్రాబాద్, మార్చ్ 04 (వాయిస్ టుడే ప్రతినిధి):: తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం (పటేల్స్) యూత్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా టీ రాజ్ కుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు బుధవారం ఆయన నియామక పత్రాన్ని స్వీకరించారు. సంఘ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పలువురు నాయకులు, యువ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి ఈ కీలక బాధ్యతలు అప్పగించిన సంఘ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. యువతను సంఘ కార్యకలాపాల్లో చురుకుగా భాగస్వామ్యం చేయడం, సామాజిక ఐక్యతను బలోపేతం చేయడం, విద్యా--ఉపాధి అవకాశాలపై అవగాహన కార్యక్రమాలు చేపట్టడం తన ప్రాధాన్య లక్ష్యాలని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా యూత్ కమిటీలను మరింత బలోపేతం చేసి, గ్రామ స్థాయి వరకు సంఘాన్ని విస్తరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

యూత్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమించినందుకు రాష్ట్ర అధ్యక్షులు కొండా దేవర్ అయినా, హైదరాబాద్ అధ్యక్షులు మహేందర్ కుమార్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సంఘ అభివృద్ధి, సామాజిక న్యాయం, యువ శక్తి సద్వినియోగం కోసం శాయశక్తులా పనిచేస్తానని స్పష్టం చేశారు. సంఘ నాయకులు మాట్లాడుతూ, రాజ్ కుమార్ నాయకత్వంలో యువ విభాగం మరింత చైతన్యవంతంగా ముందుకు సాగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.



## మాజీ మేయర్ బండ కార్తీక చంద్రారెడ్డి నివాసం వద్ద ఘనంగా హోలీ వేడుకలు

సికింద్రాబాద్ (వాయిస్ టుడే ):బిజెపి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు, మాజీ మేయర్ బండ కార్తీక చంద్రారెడ్డి నివాసంలో బుధవారం హోలీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తార్నాక డివిజన్ కు చెందిన పలువురు ఎయిజూ నాయకులు కార్యకర్తలు కార్తిక చంద్రారెడ్డిని కలిసి హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు. తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలతో కలిసి కొంతసేపు రంగులు చల్లుకొని, స్వీట్లు తినిపించుకొని హోలీ పండుగ సందడి చేశారు. ఈ సందర్భంగా కార్తీక రెడ్డి మాట్లాడుతూ రంగుల సందడితో మనసులు కలిపే హోలీ పండుగ, ప్రతి ఇంట ఆనంద కాంతులు విరజిమ్మాలని ఆకాంక్షించారు.

# ప్రజల ప్రాణాలతో అధికారుల చెలగాటం

**రాష్ట్ర ప్రభుత్వం నిషేధించిన కోనోకార్పస్ చెట్ల పెంపకం**

**కాజీపేట హైదరాబాద్ రహదారిపై భారీగా కోనోకార్పస్ చెట్లు**

**నిర్లక్ష్యధోరణిలో అధికారులు.. భయం గుప్పిట్లో స్థానికులు**

**ప్రజలకు ఒక రూల్.. ప్రజాప్రతినిధులకు ఒక రూలా అంటు నిలదీత..**





పసునూరి మనోహర్
సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కాజీపేట.

కాజీపేట,వాయిస్ టుడే: కాజీపేటలోని ప్రజల ప్రాణాలతో అధికారులు చెలగాటం ఆడుతున్నారు అంటే నిజమనే చెప్పొచ్చు.. ప్రభుత్వాలు రాష్ట్రంలో పచ్చదనం పెంపొందించి అడవుల శాతాన్ని పెంచాలని కంకణం కట్టుకున్నాయి. ప్రజలు కూడా పెద్ద ఎత్తున మొక్కలు నాటేలా ప్రణాళికలు చేస్తూ ప్రోత్సహిస్తోంది. ప్రతీ ఊరూరా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తోంది. ఈ తరుణంలో వాహనాల నుండి విడుదలయ్యే కార్బన్ డై ఆక్సైడ్ ద్వారా మానవాళికి నష్టం కలగకుండా ప్రభుత్వాలు రోడ్లకు ఇరువైపులా పూల చెట్లను నాటుతూ వాటి వల్ల పర్యవరణానికి,మనవాళికి లాభం చేకూర్చే ప్రయత్నాలు చేస్తున్నాయి. అయితే ఓ మొక్క మాత్రం అందరిలోనూ ఆందోళన కలిగిస్తోంది. అదే “కోనోకార్పస్ (జశీఅశీఛ్షుతీజూబం)” చెట్లు. ఈ కోనోకార్పస్ చెట్ల వల్ల దుష్ప్రభావాలు ఎక్కువగా ఉంటాయన్న శాస్త్రవేత్తల సూచనలమేరకు గతంలోనే తెలంగాణ ప్రభుత్వం వాటిపై నిషేధం విధించింది. హరితహారంలో ఈ మొక్కలను నాటకూడదని అధికారులకు ఆదేశిలిచ్చింది. కానీ క్షేత్రస్థాయిలో అధికారుల ఆదేశాలు అమలు కావడం లేదు.

కాజీపేట హైదరాబాద్ రహదారిపై బాపూజీ నగర్ నగర్ నుండి ఖండాల దాబా(మడికొండ) వరకు విషపూరిత కోనోకార్పస్ చెట్లు భారీ ఎత్తున పెరిగాయి. వాటి వలన స్థానికులకు అనారోగ్యాల భయంతో పాటు గుబురుగా ఎత్తుగా పెరిగిన ఈ చెట్లు సెంట్రల్ లైటింగ్ ను కమ్మేస్తున్నాయి. దీంతో సెంట్రల్ లైట్ల వెలుతురు సరిగ్గా లేక వాహనదారులు యాక్సిడెంట్ లతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ముఖ్యంగా వీటి నుంచి వచ్చే గాలిని పీల్చడం వలన ఆరోగ్యాలకు గురయ్యే ప్రమాదం ఉందని స్థానికులు భయాందోళనలు చెందుతున్నారు. ఒకవైపు స్థానికులు ఈ కోనకార్పస్ చెట్ల వల్ల భయపడుతుంటే అధికారులు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. అయితే ఈ చెట్లను తొలగించాలని అనేక పర్యాయాలు మున్సిపల్ అధికారులకు విన్నవించిన స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులకు చెప్పిన ఏమాత్రం పట్టించుకోవడంలేదని,గ్రీవెన్స్ లో మున్సిపల్ కమిషనర్ ను కలిసి విన్నవించిన ప్రయోజనం లేకుండా పోయిందని వాపోతున్నారు. ప్రజా ప్రతినిధులు,అధికారులు ఈ మార్గం గుండానే ప్రయాణాలు చేస్తున్నప్పటికీ ఈ చెట్లు కండ్లకు కనిపించడం లేదా అని స్థానికులు అంటున్నారు. ప్రజా ప్రతినిధులు,ఎమ్మెల్యేలు ఉన్న ప్రాంతాలలో గతంలో పెంచిన కోనకార్పస్ చెట్లను శ్రద్ధగా తొలగించిన అధికారులకు మాత్రం సామాన్యుల నివసిస్తున్న కాజీపేట లాంటి ప్రదేశాల్లో తొలగించడానికి ముందుకు రావడం లేదని అంటున్నారు.

ప్రజా ప్రతినిధులకు ఒక రూల్, సామాన్యులకు ఒక రూలా అంటూ ప్రశ్నిస్తున్నారు. ఓ పక్క రాత్రి వేళ మడికొండ డంపింగ్ యార్డ్ నుంచి వచ్చే పొగతో తాము సతమతమవుతుంటే మరోపక్క కోనోకార్పస్ చెట్ల నుంచి తమను ఎలా కాపాడుకోవాలని అంటున్నారు. ఇకనైనా మున్సిపల్ అధికారులు పేద మధ్యతరగతి కుటుంబాలు అధికంగా నివసిస్తున్న బాపూజీ నగర్ లోని హైదరాబాద్ రహదారిపై ఉన్న కోనకార్పస్ చెట్లను వెంటనే తొలగించాలని, తమ ఆరోగ్యాలను కాపాడాలని అధికారులకు ప్రజా ప్రతినిధులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

### ఎమ్మెల్యే దృష్టికి సమస్యను తీసుకెళ్తాం..

కోనోకార్పస్ చెట్ల వలన నష్టాలు తప్ప లాభాలు లేవని తాము కూడా తెలుసుకున్నామని. చాలా సందర్భాలలో ఈ చెట్లను తొలగించాలని మున్సిపల్ అధికారులకు విన్నవించాము. అయితే వారు మా విజ్ఞాపనను పట్టించుకోవడం లేదు. ముఖ్యంగా బాపూజీ నగర్, మడికొండలో పేద మధ్యతరగతి కుటుంబాలు మాత్రమే నివాసం ఉంటాయని, ఈ చెట్ల వల్ల వచ్చే గాలిని పీల్చుకోవడం వల్ల ఇబ్బందులు పడుతున్నారు. వెంటనే స్థానిక పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి గారి దృష్టికి ఈ విషయాన్ని తీసుకువెళ్లి రోడ్డు మధ్యలో ఉన్న ఈ చెట్లను తొలగించడానికి కృషి చేస్తాను.



## విద్యార్థులు పోటి తత్వాన్ని పెంపొందించుకోవాలి

వరంగల్ ( వాయిస్ టుడే ) మార్చి 03 : విద్యార్థులు పోటి తత్వాన్నిటి తత్వాన్ని పెంపొందించుకొని అత్యున్నత శిఖరాలకు ఎదగాలని కె యు ఉపకులపతి ఆచార్య కె.ప్రతాప్ రెడ్డి అన్నారు. భారత్ వికాస్ పరిషత్ (బివిపి ఓరుగల్లు శాఖ) ఆధ్వర్యంలో బుధవారం కాకతీయ యూనివర్సిటీ లోని కామర్స్ బిజినెస్ మేనేజ్ మెంట్ సెమినార్ హాల్లో నిర్వ హించిన వందేమాతరం పోటీల బహుమతి ప్రధానోత్సవ సభ జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ప్రతాప్ రెడ్డి పోటీల్లో బహుమతులు సాధించిన విద్యార్థులందరి నీ అభినందించారు. ఈ కార్యక్రమానికి బివిపి అధ్యక్షులు డా.. సుధీర్ కుమార్ అధ్యక్షత వహించగా, బివిపి రాష్ట్ర కార్యదర్శి శివరామకృష్ణ గౌరవ అతిథిగా హాజరై, బి.వి.పి. విద్యార్థుల కొరకు నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాలను వివరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో బివిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘు సతీష్ కుమార్ కామర్స్ విభాగం శ ప్రిన్సిపాల్ న ర్సింహాచారి, బివిపి భాద్యులు కె. సత్యనారాయణ, బి. వెంకట్ రెడ్డి రెడ్డి, చంచల్ అగర్వాల్, గోవింద రాజులు, సంతోష్ రెడ్డి వి.పి. రామారావు పాల్గొన్నారు. కార్యక్రమం లో సుమారు 30 పాఠశాలల నుండి 300 మంది విద్యార్థులతో పాటు, ఆయా కళాశాల కరస్పాండెంట్లు రామచంద్ర మూర్తి, సురేష్, చక్రపాణి తదితరులు హాజరైనారు.



## సోలార్ పవర్ ప్రచార వాహనం ప్రారంభించిన అడిషనల్ కలెక్టర్

కరీంనగర్,మార్చి04(వాయిస్ టుడే): ప్రధానమంత్రి సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకంలో భాగంగా సోలార్ విద్యుత్ అవగాహన ప్రచార వాహనాన్ని అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే కలెక్టరేట్ నుండి ప్రారంభించారు.'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' కార్యక్రమంలో భాగంగా మార్చి 6 నుంచి జూన్ 12 వరకు 99 రోజుల పాటు వివిధ పథకాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.ఇందులో భాగంగా టీఎస్ రెడ్ కో ఆధ్వర్యంలో జిల్లాలోని 16 మండలాల పరిధిలో ప్రధానమంత్రి సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకం గురించి అవగాహన కల్పించనున్నారు.ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ ఈ పథకం ద్వారా గృహ వినియోగదారులు తమ ఇంటి డాబాపై సోలార్ ప్లాంటు ఏర్పాటు చేసుకొని ప్రతి నెలా 360 యూనిట్ల సోలార్ విద్యుత్ వరకు పొందవచ్చునని సూచించారు.ఈ ప్లాంట్ ఏర్పాటుకు ప్రభుత్వం సబ్సిడీ కల్పించనుందని తెలిపారు. మిగులు విద్యుత్ ను గ్రిడ్ కు ఇస్తూ అదనపు ఆదాయాన్ని కూడా పొందవచ్చని సూచించారు.

## సొంతింటి కల నెరవేరిన వేళ

**ఇందిరమ్మ రాజ్యంలో అర్హులైన అందరికి ఇందిరమ్మ ఇండ్లు**

**ఎమ్మెల్యే మేడిపెల్లి సత్యం**



గంగాధర,మార్చి 04 (వాయిస్ టుడే):రాష్ట్రంలోని సొంత ఇండ్లు లేని ప్రతి ఒక్క అర్హుడికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపెల్లి సత్యం అన్నారు. చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలం ర్యాలపెల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ మహోత్సవానికి చొప్పదండి శాసనసభ్యులు, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డా.మేడిపల్లి సత్యం హాజరయ్యి లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపి అనంతరం వారికి నూతన వస్త్రాలు అందజేసి వారితో కలిసి భోజనం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సొంతింటి కల నెరవేర్చాలని ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని అన్నారు.

## మినిస్టర్ పొన్నం క్యాంప్ కార్యాలయం వద్ద మిన్నంటిన హోలీ సంబరాలు



కరీంనగర్,మార్చి 04(వాయిస్ టుడే): హోలీ పర్వదినాన్ని పురస్కరించుకొని కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నగరంలోని పొన్నం కాంప్లెక్స్ లోని రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ క్యాంపు కార్యాలయం వద్ద హోలీ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ముందుకు పోతుంది. ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు సంబంధించి మంత్రులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్,అడ్లూరి లక్ష్మణ్ కుమార్,శాసనసభ్యుల సహకారంతో జిల్లా అభివృద్ధికి బాటలు వేస్తామని,ప్రజా పాలన ప్రభుత్వంలో ప్రజల జీవితాలు రంగుల మయం కావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మల్లికార్జున రాజేందర్,పర్వతాల మల్లేశం,డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ చైర్మన్ పులి ఆంజనేయులు గౌడ్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సత్య ప్రసన్నారెడ్డి,జిల్లా కాంగ్రెస్ ఎస్టి సెల్ అధ్యక్షులు శ్రావణ్ నాయక్,కాంగ్రెస్ నాయకులు ఆకుల నరసయ్య,పడాల అజయ్ గౌడ్, వంగల విద్యాసాగర్,యాగండ్ల అనిల్ కుమార్,ఆనంద్,ఎండి సలీముద్దీన్, బొమ్మ ఈశ్వర్ గౌడ్,గడ్డం శ్రీరాములు, మునిగంటి అనిల్,నాయకులు పాల్గొన్నారు.



## వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

గంగాధర,మార్చి04(వాయిస్ టుడే):చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలం గర్షకుర్తి గ్రామంలో ప్రతి సంవత్సరం అంగారంగ వైభవంగా జరిగే శ్రీ వేంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలకు ముఖ్య అతిథిగా చొప్పదండి శాసనసభ్యులు,కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డా.మేడిపల్లి సత్యం హాజరై స్వామి వారిని దర్శనం చేసుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు ఉట్కూరి నరేందర్ రెడ్డి,ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం



# ప్రతి కుటుంబానికి రూ.25 లక్షల ఆరోగ్య రక్షణ కల్పించడం చారిత్రాత్మక నిర్ణయం

## విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ



కృష్ణా జిల్లా-గన్నవరం(వాయిస్ టుడే): ప్రతి కుటుంబానికి రూ.25 లక్షల ఆరోగ్య రక్షణ కల్పించడం చారిత్రాత్మక నిర్ణయం అని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అన్నారు . బుధవారం అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా ఆరోగ్య శాఖపై జరిగిన చర్చలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్ (పీపీపీ) మోడల్‌ను సమర్థించారు. కూటమి ప్రభుత్వం ప్రతి కుటుంబానికి 25 లక్షల రూపాయల వరకు ఆరోగ్య రక్షణ కల్పించాలనే యూనివర్సల్ హెల్త్ కవరేజ్ నిర్ణయం చారిత్రాత్మకమని ఆయన కొనియాడారు. కేవలం ఇన్సూరెన్స్ పథకాలే కాకుండా, నాణ్యమైన వైద్యులు, అత్యాధునిక ఆసుపత్రులు, సమర్థవంతమైన ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఉన్నప్పుడే ప్రజలకు నిజమైన భరోసా లభిస్తుందని ఆయన స్పష్టం చేశారు. 2019-24 మధ్య కాలంలో 17 మెడికల్ కాలేజీలను మంజూరు చేశామని గొప్పలు చెప్పుకున్న వైసీపీ, కేవలం పేపర్ మీద ప్రకటనలకే పరిమితమైందని ధ్వజమెత్తారు. కాలేజీల నిర్మాణం కోసం 8,480 కోట్లు అవసరమని అంచనా వేసి, కేవలం 1550 కోట్లు మాత్రమే ఖర్చు చేసి చేతులు దులుపుకున్నారని విమర్శించారు. మిగిలిన 6,152 కోట్లు ఖర్చు చేయకుండా కాలేజీలను గాలికి వదిలేసి, మరోవైపు సలహాదారులకు 650 కోట్ల రూపాయలు, రిషికొండ ప్యాలస్ నిర్మాణానికి వందల కోట్లు ఖర్చు చేయడం వారి ప్రాధాన్యతలను తెలియజేస్తోందని ఎద్దేవా చేశారు. ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నిలిచిపోయిన మెడికల్ కాలేజీల అభివృద్ధి కోసం 787 కోట్లు విడుదల చేసిందని, ఇది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిబద్ధతకు నిదర్శనమని వెంకట్రావ్ పేర్కొన్నారు. పక్క రాష్ట్రమైన తెలంగాణలో 2019-24 మధ్య 5,500 కోట్లు ఖర్చు చేసి 17 మెడికల్ కాలేజీలను ఆపరేషన్‌లోకి తెచ్చారని, ఫైనాన్షియల్ సస్టైనబుల్ మోడల్‌ను వారు అనుసరించారని గుర్తు చేశారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో మిగిలిపోయిన 11 వైద్య కళాశాలలను పూర్తి చేయడానికి 11,000 కోట్లు, వాటి వార్షిక నిర్వహణ కోసం ఏటా 2700 కోట్లు అవసరమవుతాయని, పదేళ్ల కాలంలో దాదాపు 27,500 కోట్లు వెచ్చించే ఆర్థిక పరిస్థితి రాష్ట్రానికి లేనందునే దూరదృష్టితో పీపీపీ మోడల్‌ను ఎంచుకున్నామని ఆయన వివరించారు. పీపీపీ మోడల్ అనేది కొత్తదేమీ కాదని, మణిపాల్ కస్తూర్బాయ్ మెడికల్ కాలేజ్, రామచంద్ర మెడికల్ కాలేజ్, అమృత ఇన్స్టిట్యూట్ వంటి ప్రముఖ సంస్థలు దశాబ్దాలుగా ఇదే పద్ధతిలో నడుస్తున్నాయని తెలిపారు. గుజరాత్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ వంటి ఎన్నో రాష్ట్రాలు ఈ విధానాన్ని విజయవంతంగా అమలు చేస్తున్నాయని, అవగాహన లేకుండా వైసీపీ నేతలు సంతకాల సేకరణ చేయడం హాస్యాస్పదమని విమర్శించారు. పీపీపీ విధానంలో భూమి ప్రభుత్వం వద్దే ఉంటుందని, సీట్ల కేటాయింపు, ఫీజు నియంత్రణ, రిజర్వేషన్ పాలసీలు అన్నీ ప్రభుత్వ పర్యవేక్షణలోనే జరుగుతాయని ఆయన స్పష్టం చేశారు. ఈ విధానం వల్ల ఆర్థిక భారం తగ్గడమే కాకుండా, పనుల్లో వేగం పెరిగి ప్రజలకు నాణ్యమైన వైద్యం అందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. చివరగా తన నియోజకవర్గం లో రోడ్డు ప్రమాదాల బారిన పడి అనేక మంది మరణిస్తున్నారని వారిని ఆదుకోవడానికి ఒక ట్రామా సెంటర్‌ను ఏర్పాటు చేయాలని, అలాగే ఒక డయాలిసిస్ సెంటర్‌ను కేటాయించాలని మంత్రిని కోరారు.తన నియోజక వర్గంలో 65 వేల మందికి సిహెచ్సి పిహెచ్సి సెంటర్ ల ఆధ్వర్యం లో ఇంటి వద్దే రక్త పరీక్షలు నిర్వహించమని అలానే రాష్ట్ర వ్యాప్తంగా ఇంటి వద్దే రక్త పరీక్షలు చేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత మంత్రికి ఆయన విజ్ఞప్తి చేశారు.





దుప్పల వినయ్ కుమార్, ముచ్చ వెంకట్ జోసఫ్, బిళ్ళ మోహన్ సాయి

## హోలీ పండుగ రోజు విషాదం ముగ్గురు విద్యార్థులు చెరువులో పడి గల్లంతు

### శోక సంద్రంలో ముగ్గురు కుటుంబాలు

కృష్ణా జిల్లా-గన్నవరం(వాయిస్ టుడే): కృష్ణా జిల్లా గన్నవరం మండలం చిక్కవరం గ్రామ శివారు కంద్రిక లో విషాదం చోటుచేసుకుంది. హెూలీ పండుగ సందర్భంగా ఆడుకుంటూ సరదాగా ఉదయం నుండి గడిపిన ముగ్గురు విద్యార్థులు సాయంత్రం 5.30 సమయంలో కంద్రిక గ్రామంలోని సుందరయ్య చెరువు వద్ద ఆడుకోవడం వద్దని స్థానికులు వారిని వారించారు.రాత్రి 7.30 గంటల సమయం లో వారు కనపడకపోవటం తో అనుమానం వచ్చిన తల్లిదండ్రులు, స్థానికులు వారి కోసం వెతుకులాట ప్రారంభించారు.అదే చెరువు వద్ద వారి కాళ్ల అడుగులు కనపడటం తో బంధువులు గన్నవరం పోలీసులకు సమాచారం అందించారు.గన్నవరం సిఐ బివి శివప్రసాద్ సిబ్బందితో కలిసి హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని చెరువులో ఈత గాళ్ల సహాయం తో మృతదేవాలను వెలికి తిపించారు. రాత్రి 10.30 సమయంలో ముగ్గురు మృతదేహాలు లభ్యమయ్యాయి.మృతుల కుటుంబాలకు చెందిన తల్లిదండ్రులు కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. మృతుల్లో 1.దుప్పల వినయ్ కుమార్(14)8 తరగతి,2.బిళ్ళ మోహన్ సాయి(15).10 వ తరగతి,3.ముచ్చ వెంకట్ జోసఫ్(10)వ తరగతి వీరు ముగ్గురు సమీపంలోని గొల్లనపల్లి గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ పాఠశాల లో చదువుతున్నారు.విగత జీవులుగా పడివున్న కన్న బిడ్డలను చూసి తల్లిదండ్రులు గుండెలవిసేలా రోదించటం చుట్టుపక్కల వారిని కంట తడి పెట్టించింది. వీరు ముగ్గురు కుటుంబాలలో వీరే ముగ్గురు మగ పిల్లలు. ప్రతీ ఇంట్లో ఒక పాప,బాబు కలిగి ఉన్నారు.పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృత దేహాలను పోస్టుమార్టం నిమిత్తం గన్నవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.పోస్టుమార్టం అనంతరం మృతదేహాలను బంధువులకు అప్పగించారు.

## రాయకోడ్ ఎంఈఓగా నర్సింలు బాధ్యతల స్వీకరణ



ఝరాసంగం, మార్చ్ 04(వాయిస్ టుడే): జహీరాబాద్ నియోజకవర్గంలోని రాయకోడ్ మండల విద్యాధికారి (ఎంఈఓ)గా నర్సింలు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేసిన ఎంఈఓ మౌనయ్య పదవీ విరమణ పొందడంతో, కర్చల్. జెడ్పిహెచ్ఎస్ లో ప్రధానోపాధ్యాయుడిగా ఉన్న నర్సింలును డీఈఓ వెంకటేశ్వర్లు ఈ పదవిలో నియమించారు. నర్సింలు బాధ్యతలు చేపట్టిన సందర్భంగా కార్యాలయ సిబ్బంది, ఉపాధ్యాయులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## విద్యార్థుల మృతదేహాలకు నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే వంశీ



కృష్ణా జిల్లా-గన్నవరం(వాయిస్ టుడే): విద్యార్థుల మృతదేహాలకు శ్రద్ధాంజలి ఘటించిన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ వల్లభనేని వంశీ మోహన్ మండల పరిధిలోని చిక్కవరం గ్రామ శివారు కంద్రిక గ్రామంలో జరిగిన విషాద ఘటనపై ఆయన దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.సుందరయ్య చెరువులో ప్రమాదవశాస్తు జారిపడి ముగ్గురు విద్యార్థులు మృతి చెందటం దురదృష్టకరమైన సంఘటనని ఆయన అన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి తగు సహాయ చర్యలకు కృషి చేస్తానని తెలిపారు. బి. బి గూడెం గ్రామంలో బైపాస్ సర్జరీ చేయించుకున్న బచ్చు సుబ్బారావు ను పరామర్శించి ఆకుటుంబ సభ్యులను పలకరించి వివరాలు తెలుసుకున్నారు. గ్రామంలోని పలు కార్యక్రమాల్లో పాల్గొని గ్రామంలోని సమస్యలను నాయకులను కార్యకర్తలను ఆయా అవార్డు నెంబర్లను అడిగి తెలుసుకున్నారు.



## బాల్య వివాహాలు, లైంగిక వేధింపులు, మత్తు పదార్థాల వల్ల యువతకు ఎంతో నష్ట : సర్పంచ్ సౌజన్య

కృష్ణా జిల్లా-గన్నవరం(వాయిస్ టుడే): బాల్య వివాహాలు, లైంగిక వేధింపులు, మత్తు పదార్థాలు, మత్తు పానీయాల వల్ల యువతకి ఎంతో నష్టం జరుగుతుందని గన్నవరం సర్పంచ్ నిడమర్తి సౌజన్య తెలియజేశారు. గన్నవరం లోని స్థానిక చింతలపేట అంగన్వాడి కేంద్రం నందు బుధవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గన్నవరం సర్పంచ్ నిడమర్తి సౌజన్య ఆధ్వర్యంలో అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. బాల్యవివాహాల వల్ల కలిగే అనర్ధాల గురించి తెలియజేశారు. శిశు నిర్ధారణ చేసినట్లయితే చట్టపరమైన చర్యలతో పాటు జరిమానా విధించడం జరుగుతుందని తెలిపారు. లైంగిక వేధింపులు జరిగినట్లయితే వాటికి సంబంధించిన అనేక చట్టాలు ఉన్నాయని వివరించారు. అవగాహన కొరకు కళాకారుల చేత జాతర నిర్వహించడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సృజన, పబ్లిక్ హెల్త్ నర్స్ జయలక్ష్మి అంగన్వాడి సూపర్వైజర్ పద్మావతి సిడిపిఓ ఏఎన్ఎంలు ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

## యార్లగడ్డ చొరవతో అసెంబ్లీని సందర్శించిన వాణి విద్యానికేతన్ విద్యార్థులు



కృష్ణా జిల్లా-గన్నవరం(వాయిస్ టుడే): ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ప్రత్యేక చొరవతో బాపులపాడు మండలం వీరవల్లీ వాణి విద్యా నికేతన్ స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు అసెంబ్లీ సమావేశాలు ప్రత్యక్షంగా వీక్షించారు.. అసెంబ్లీ సమావేశాలు వీక్షించి బయటకు వచ్చిన విద్యార్థుల అసెంబ్లీ సమావేశాలు అనుభవాలను ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు స్వయంగా అడిగి తెలుసుకున్నారు.. విద్యార్థులు అన్ని విషయాలు పట్ల అవగాహన పెంపొందించుకుంటే భవిష్యత్తులో మంచి పౌరులుగా ఎదుగుతారని ఆశాభావం వ్యక్తం చేశారు.. అసెంబ్లీ సమావేశాలు వీక్షించేందుకు విద్యార్థులు చక్కటి అవకాశం కల్పించిన స్కూల్ కరస్పాండెంట్ నందిగం రవికుమార్ ప్రత్యేకంగా అభినందించారు.

## ఆపదలో 40వ సారి రక్తదానంతో ఆదుకున్న ఆసరా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు డా గోపికృష్ణ



కరీంనగర్,మార్చి04(వాయిస్ టుడే); జిల్లా కేంద్రానికి చెందిన ఆసరా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు డాక్టర్ రాపోలు గోపి కృష్ణ ఆపదలో 40వ సారి రక్తదానంతో ఆదుకున్నట్లు ఫౌండేషన్ కార్యదర్శి జి తిరుపతి తెలిపారు.పెద్దపల్లి జిల్లా రామగుండం కు చెందిన మహిళ రక్తహీనతతో కరీంనగర్లో ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆపదలో అరుదైన' ఓ' నెగెటివ్ రక్తం అవసరం కాగా గోపి కృష్ణ వెంటనే స్పందించి 40వ సారి రక్తదానంతో ఆదుకున్నాడు.ఈ సందర్భంగా రక్తదానంతో ప్రాణదాతగా నిలిచిన ఆసరా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు ఎన్ఎస్ఎస్ జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ రాపోలు గోపి కృష్ణ ను సంస్థ సభ్యులు బి. మహేష్,ఎ. మహేందర్, కే ప్రవీణ్,జి.తిరుపతి,ఎస్.నిఖిల్, ఎం.రవిచందర్ అభినందించారు.

## ఇష్టపడి చదివితే మంచి ఫలితాలు సాధించవచ్చు: ధనపురి సాగర్




కరీంనగర్,మార్చి 04(వాయిస్ టుడే): హమ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో కరీంనగర్ 16 వ డివిజన్ మల్కాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న 19 మంది విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందజేయడం జరిగిందని సంస్థ వ్యవస్థాపకులు ధనపురి సాగర్ తెలిపారు.ఈ సందర్భంగా సాగర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పరీక్షలను పండుగలాగా భావించాలని,కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితే మంచి ఫలితాలు సాధించవచ్చునని,ఇతర విద్యార్థులతో పోల్చుకోకుండా, ఒత్తిడిని జయిస్తే మంచి ఫలితాలు సాధించవచ్చని సూచించారు. అలాగే ప్రశ్నపత్రంను మూడు నాలుగు సార్లు చదివి అర్థం చేసుకొని సమాధానం రాయడానికి పూనుకోవాలని సూచించారు.రాబోవు వార్షిక పరీక్షలో ఏ విద్యార్థి అయితే 555 పై మార్కులు సాధిస్తారు వారికి సంస్థ పక్షాన 2016 నగదు పారితోషికం అందజేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు భీమేష్,సంస్థ సభ్యులు శ్రీధర్ రెడ్డి,కే.మన్ సాయి, హిమ సాయి,టి.శ్రీరామ్ ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.




## కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పూరి రాజీనామా చేయాలి

### నగర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రజిత రెడ్డి ఆధ్వర్యంలో నిరసన దిష్టిబొమ్మ దహనం

కరీంనగర్, మార్చి 04(వాయిస్ టుడే): మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు మొగిలి సునీతా రావు ఆదేశాల మేరకు కరీంనగర్ నగర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు వెన్నం రజిత రెడ్డి ఆధ్వర్యంలో కేంద్ర పెట్రోలియం, సహజ వాయు శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరి రాజీనామా కోరుతూ కరీంనగర్లో సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం రోడ్డుపై మంత్రి దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మహిళా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ జెఫ్రీ ఎప్స్టీన్ వ్యవహారంలో వచ్చిన అంశాలపై మంత్రి హర్దీప్ సింగ్ పూరి స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.జెఫ్రీ ఎప్స్టీన్ ఫైళ్లలో ప్రస్తావనలు ఉన్నాయనే ఆరోపణల నేపథ్యంలో మంత్రి తక్షణమే రాజీనామా చేయాలని డిమాండు చేశారు. చిన్నారులపై జరిగిన లైంగిక,శారీరక, మానసిక వేధింపులకు న్యాయం చేయాలని మహిళా కాంగ్రెస్ తరఫున డిమాండ్ చేశారు.యువజన కాంగ్రెస్ నాయకులపై అరెస్టులు చేసి వేధింపులకు గురి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ,వారిని వెంటనే విడుదల చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షురాలు మమత, దివ్య, వెంకటలక్ష్మి, మనశ్విని, రేష్మ,వసంత తదితర మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేటి నుండి సదరం వైద్య శిబిరాలు

నిర్మల్ జిల్లా ప్రతినిధి ( వాయిస్ టుడే) మార్చ్ 04: నిర్మల్ జిల్లాలో బుధవారం నుండి ఈ నెల 31 తేదీ వరకు సదరం వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు డి ఆర్ డి ఓ విజయలక్ష్మి తెలిపారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ఆరో తో పాటు ఇతర విభాగాల దివ్యాంగులకు పరీక్షలు నిర్వహిస్తున్న నారు. ముందుగా స్లాట్ బుక్ చేసుకుని మొబైల్ కు సమాచారం వచ్చినవారు మాత్రమే ఈ శిబిరాలకు హాజరు కావాలని సూచించారు అర్హులైన దివ్యాంగులందరూ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

## విద్యుత్ షాక్‌తో రైతు మృతి



నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే మార్చ్ 04 : నిర్మల్ జిల్లా లక్ష్మణ్ చందా మండలంలోని నర్సాపూర్ (డబ్ల్యూ) గ్రామంలో విద్యుత్ షాక్ తగిలి రవి రెడ్డి అనే రైతు మృతి చెందారు. ఎస్సై శ్రావణి తెలిపిన వివరాల ప్రకారం ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతానికి గురై అయినా మరణించినట్లు అనుమానిస్తున్నారు. కుటుంబం సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## ప్రశాంతంగా ముగిసిన ఇంటర్మీడియెట్ పబ్లిక్ పరీక్షలు

గణితశాస్త్రం పేపర్-IIA, వృక్షశాస్త్రం పేపర్-II, రాజకీయ శాస్త్రం పేపర్-II పరీక్షలు జిల్లాలోని 37 కేంద్రాల్లో నిర్వహించబడ్డాయి. మొత్తం 8,805 మంది విద్యార్థులకు గాను 8,584 మంది హాజరై, 221 మంది గైర్హాజరయ్యారు. ఎటువంటి మాల్‌ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని తెలిపారు.



## విద్యార్థులు చదువుపైనే దృష్టి కేంద్రీకరించాలి: అట్లూరి రాజశేఖర్

కృష్ణా జిల్లా-గన్నవరం(వాయిస్ టుడే): పరీక్షల సమయం.. ఆసన్నమైనందున విద్యార్థులందరూ చదువు పైన దృష్టి కేంద్రీకరించాలని ఏపీయూడబ్ల్యూజే జిల్లా ఉపాధ్యక్షులు అట్లూరి రాజశేఖర్ విద్యార్థులకు సూచించారు. ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో ప్రముఖ ఫోటోగ్రాఫర్ ధనియాల సాయి గణపతి ఆర్థిక సహకారంతో బాపులపాడు మండలం వేలేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు ప్యాడ్లు పెన్నులు తదితర పరీక్ష సామాగ్రిని పంపిణీ చేశారు. బుధవారం ఉదయం పాఠశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో రాజశేఖర్ మాట్లాడుతూ మరో పది రోజుల్లో 10వ తరగతి పరీక్షలు ప్రారంభమవుతున్నాయని ఈ సమయంలో విద్యార్థులు సెల్ఫోన్, టీవీ, సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని సూచించారు. ఏకాగ్రతతో చదివి మంచి మార్కులు సాధించాలని ఆకాంక్షించారు. రిటైర్డ్ పిఈటి అక్కినేని రాఘవేంద్రరావు మాట్లాడుతూ విద్యార్థులు తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తెరిగి బాగా చదువుకుని మంచి మార్కులు సాధించాలన్నారు. పాఠశాల హెచ్ఎం కొమ్మ విజయకుమార్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం తమ పాఠశాల విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని అందిస్తున్న గణపతి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గత రెండేళ్లుగా పదవ తరగతిలో పాఠశాల ప్రథమ స్థానం సాధించిన విద్యార్థులకు అట్లూరి రాజశేఖర్ జ్ఞాపికతో పాటు చర వెయ్యి రూపాయల నగదు బహుమతిని అందజేశారు. అరుగొలనులో విద్యార్థినీ విద్యార్థులకు పరీక్ష అట్టలు, పెన్నులు, రబ్బర్లు, పెన్సిల్లు, హల్ టిక్కెట్ల కవర్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే నాయకులు ధనియాల అప్పారావు, పరుచూరి రామకృష్ణ, అక్కినేని ఫణీంద్ర నల్లగంచు రామకృష్ణ, దాసరి చెంచు కృష్ణ, ఉపాధ్యాయులు పాల్, అరుణ తదితరులు పాల్గొన్నారు.



## ఏరియా విభాగాధిపతులు, అధికారులతో బొగ్గు ఉత్పత్తి ఉత్పధాకతలపై సమీక్షా సమావేశం

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే మార్చి 4: బుధవారం కొత్తగూడెం ఏరియాలోని విభాగాధిపతులు, అధికారులతో జిఎం చాంబర్ నందు కొత్తగూడెం ఏరియాకు ఈ ఆర్థిక సంవత్సరం 2025-26 లో నిర్దేశించిన ఉత్పత్తి, ఉత్పాదకతలపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్తగూడెం ఏరియా జిఎం ఎం. షాలేం రాజు మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరం (2025-26) చివరి నెల మార్చిలోకి వచ్చామని ఈ సంవత్సరం కొత్తగూడెం ఏరియాకు నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను రక్షణనకు మొదటి ప్రాధాన్యతను ఇస్తూ నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని అందుకు కొరకు తీసుకోవలసిన చర్యల గురించి సంబంధిత వివిధ విభాగాల అధిపతులు, అధికారులతో చర్చించడం జరిగింది. అలాగే నూతనంగా అనుమతులు తీసుకున్న వికే కోల్ మైన్స్ నుండి మట్టి తొలగింపు పనులు త్వరిత గతిన పూర్తి చేసుకొని బొగ్గు వెలికితీతకు కృషి చేయాలని వీకే కోల్ మైన్స్ సంబంధిత ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎం.వి నరసింహారావు కి ఇతర సంబందించిన అధికారులకు తెలియజేస్తూ, రుద్రంపూర్ కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్ నుండి బొగ్గు రవాణాకు ఎటువంటి అంతరాయం కలగకుండా ఉత్పత్తి అయిన బొగ్గును రవాణా చేయాలని ఆర్.సి.హెచ్.పి సంబంధిత అధికారులకు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం జిఎం తోపాటు ఏరియా ఇంజనీర్ కే సూర్యనారాయణ రాజు, వికెసీఎం ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎంవీ నరసింహారావు, ఏజిఎం (సివిల్) సిహెచ్.రామకృష్ణ, ఏజిఎం ( ఫైనాన్స్) ఈ.బీభత్స, ఏజిఎం (పర్సనల్) జి.వీ మోహన్ రావు, ఏజెంట్ రామ్ భరోస్ మహతో, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ ఎం వెంకటేశ్వర్లు, డిజిఎంలు ఎన్. యోహాన్, జై క్రిస్టఫర్, ఇంచార్జ్ ఆర్.సి.హెచ్.పి అజ్మీర శ్రీనివాస్ వివిధ విభాగాలధిపతులు, అధికారులు పాల్గొన్నారు.



## బుద్ధవనంలో బోధి మొక్కను నాటిన థాయిలాండ్ బౌద్ధ భిక్షువులు

నాగార్జునసాగర్, మార్చి, 4: (వాయిస్ టుడే): నాగార్జునసాగర్ లోని బుద్ధ వనములో ధమ్మా యాత్రలో పాల్గొన్న థాయిలాండ్ బౌద్ధ బిక్షువుల ఆధ్వర్యంలో బుధవారం బోది (రావి )మొక్కను నాటారు. దమ్మ పాదయాత్ర ముగింపు సందర్భంగా థాయిలాండ్ ముఖ్య బౌద్ధ భిక్షువు సంఘ సక్ కోవిడో( అజాన్ తున్ ) ఆధ్వర్యంలో బుద్ధవనంలోని స్తూప వనములో థాయిలాండ్ స్థూపం వద్ద బుద్ధ వనం ప్రత్యేక అధికారి మల్లేపల్లి లక్ష్మయ్య సూచనల మేరకు బోధి మొక్కను నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దమ్మా యాత్రలో భాగంగా బుద్ధ వనములో తాము గడిపిన రోజులు జీవితంలో మర్చిపోలేమన్నారు. మరో మూడు రోజులు పాటు బుద్ధవనం లోనే ఉంటామని తెలిపారు. దమ్మయాత్ర విజయవంతమవడానికి మొదటినుండి చివరివరకు సహకరించిన బుద్ధ వనం ఆర్ట్స్ మరియు ప్రమోషన్స్ మేనేజర్ శ్యామ్ సుందర్ రావును ప్రత్యేకంగా అభినందించారు, ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శాసన, ఎస్టేట్ మేనేజర్ రవిచంద్ర, సీనియర్ అసిస్టెంట్ రాంకుమార్, బుద్ధవనం ప్రాజెక్ట్ సిబ్బంది మరియు నరసింహారావు, ప్రజ్ఞానంద్ థాయిలాండ్ బౌద్ధ భిక్షువులు, గగన్ మాలిక్ ఫౌండేషన్ మేనేజర్ వికాస్ ట్రైడే తదితరులు పాల్గొన్నారు.

# టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా హోలీ సంబురాలు



- అభిమానులు, కార్యకర్తలు, నేతల సమక్షంలో డ్యాన్సులతో జగ్గారెడ్డి సందడి
- ఐ ఆమ్ ఎ డిస్కో డాన్సర్ అంటూ అలనాటి మధుర గీతాలకు అనుగుణంగా స్టెప్పులు
- సంగారెడ్డి రాంనగర్‌లో ఘనంగా హోలీ సంబురాలు
- మూడు గంటల పాటు తదేకంగా జోష్ నింపిన కార్యకర్తల్లో జ్యూస్ నింపిన జగ్గారెడ్డి

సంగారెడ్డి జిల్లా (వాయిస్ టుడే ప్రతినిధి) : మధుర గీతాలకు అనుగుణంగా టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి రంగోలి వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. రకరకాల రంగులతో నిర్వహించిన రంగోలి కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొని స్టెప్పులు వేస్తూ సందడి చేశారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు సుమారు మూడు గంటల పాటు నిరంతరాయంగా కొనసాగిన ఈ రంగోలి వేడుకలు పార్టీ శ్రేణుల్లో పండుగ వాతావరణాన్ని నింపాయి. డప్పు చప్పుళ్లు, అలనాటి మధురాను గీతాలకు అనుగుణంగా నృత్యాలతో ఔరా అనిపించారు. ప్రతి పాటకు ప్రత్యేకమైన



స్టెప్పులేస్తూ అందరినీ ఆకట్టుకున్నాయి. రంగోలి శుభాకాంక్షలతో రాంనగర్ కమాన్ వద్ద జగ్గన్న కనులవిందు చేశారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ సంస్కృతి, సంప్రదాయాలకు అనుగుణంగా మానవుడు నడుచుకున్నప్పుడే ప్రపంచంలో పరిపూర్ణమైన సోదర భావం సమాజంలో పెంపొందుతుందని పేర్కొన్నారు. ఇటువంటి పండుగలు ప్రజలతో సత్సంబంధాలను మరింత దగ్గర చేస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోపాజీ అనంత కిషన్, కాంగ్రెస్ పార్టీ సంగారెడ్డి నియోజకవర్గ ఇన్చార్జి జూలకంటి ఆంజనేయులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కూన సంతోష్, పార్టీ సంగారెడ్డి టౌన్ ప్రెసిడెంట్ జార్జ్ మాథ్యూస్, కిరణ్ గౌడ్, పలువురు కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.



## ప్రశ్నించే గొంతులను నొక్కాడమే అధికార పార్టీ లక్ష్యం

మహబూబ్నగర్ జిల్లా మార్చ్ 4 (వాయిస్ టుడే) : జడ్చర్ల/ నవాబుపేట మండల పరిధిలోని పోమాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు దారా భాస్కర్ బెదిరింపులు, రెచ్చగొట్టే విధంగా వ్యవహరిస్తున్నారని పలు పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదైన నేపథ్యంలో రౌడీషీట్ ఓపెన్ చేసినట్లు తెలుస్తోంది. కాగా, మరో నలుగురిపై కూడా మహబూబ్ నగర్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో రౌడీ షీట్ ఓపెన్ చేసినట్లు సమాచారం. దారా భాస్కర్ పై కేసు నమోదు కావడంతో ఆయన వ్యక్తిగత, రాజకీయ భవిష్యత్తుపై ప్రభావం ఉండవచ్చని తెలుస్తోంది. జడ్చర్ల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించడానికి వచ్చిన టిపిసిసి కోఆర్డినేటర్ దారా భాస్కర్ ను పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. గత కొంతకాలం నుంచి ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి, ఆయన సోదరుడు భాస్కర్ పై పలు కేసులు నమోదవడంతో ఈ కేసులపై తనకు ఎమ్మెల్యే సోదరుడు మధ్య ఉన్న వివాదంపై క్లుప్తంగా జడ్చర్ల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రెస్‌మీట్ పెట్టి వివరించేందుకు బుధవారం 11 గంటలకు సమయం ప్రకటించి క్యాంపు కార్యాలయానికి వచ్చారు. ఈ క్రమంలోనే జడ్చర్ల పోలీసులు ముందుగానే క్యాంపు కార్యాలయంలో దారా భాస్కర్ కొరకు ఎదురుచూస్తూ ఆయన రాగానే క్యాంపు కార్యాలయం గేటు కూడా దాటనివ్వకుండా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సోదరుడికి ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అధికార పార్టీ నాయకుడిని టీపీసిసి కోఆర్డినేటర్‌నే అధికార పార్టీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలోకి రానీయకపోవడం ఏంటని తాను ప్రెస్‌మీట్ పెడతానంటే ఏంటి భయమని ప్రశ్నిస్తూ నినాదాలు చేశారు. కాంగ్రెస్ పార్టీలో ఈ వివాదం చిలికి చిలికి గాలివానగా మారుతుందో లేక అధిష్టానం పెద్దలు సద్దుమణిగేలా చేస్తారో వేచి చూడాలి. కాగా ఎమ్మెల్యే కార్యాలయం అధికారిక కార్యక్రమాల నిర్వహణకు మాత్రమే వాడుకోవడానికి నిర్మించిందని ఇలా ఎవరు పడితే వారు ప్రెస్‌మీట్ పెట్టడానికి అనుమతి ఉండదని పలువురు కాంగ్రెస్ నాయకులు చర్చించుకుంటున్నారు. అనంతరం ధారా భాస్కర్ ను పోలీసుల అదుపులో తీసుకొని మహబూబ్నగర్ ఎస్పీ కార్యాలయానికి తరలించినట్లు తెలిపారు.

## నీటి ఎద్దడి నివారణ దిశగా యూసుఫ్‌పూర్. పి. సంగారెడ్డి సర్పంచ్



ఝరాసంగం మార్చ్ 04 (వాయిస్ టుడే): రాయికోడ్ మండల కేంద్రమైన.యూసుఫ్ పూర్.వేసవి కాలం సమీపిస్తున్న నేపథ్యంలో యూసుఫ్‌పూర్ గ్రామ ప్రజలకు త్రాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యగా గ్రామంలో కొత్త బోరు వేయించే పనులను చేపట్టారు. బోరు నుండి నీరు వచ్చిన వెంటనే గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. గ్రామ సర్పంచ్ పట్లొల్ల సంగారెడ్డి మాట్లాడుతూ.. "నాపై నమ్మకం ఉంచి ఎన్నుకున్న ప్రజలకు మెరుగైన నీటి సౌకర్యం అందించాలనే లక్ష్యంతో ఈ బోరు వేయించడం జరిగింది" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పట్లొల్ల సంగారెడ్డి, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## వాసవిక్లబ్ వాసవి వనితక్లబ్ లెజెండ్ ఆధ్వర్యంలో హోళీ వేడుకలు



హుజూర్ నగర్ మార్చి 04 (వాయిస్ టుడే ప్రతినిధి) : హుజూర్ నగర్ పట్టణంలోని స్వర్ణవేదిక ఫంక్షన్ హాల్ లో బుదవారం వాసవిక్లబ్ వాసవీ వనితక్లబ్ లెజండ్ ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహించిన హోలీ సంబరాలు అంగరంగ వైభోగంగా ఎంతో ఉత్సాహంగా ఉల్లాసంగా ఆనందోత్సవాలతో జరిగిన ఈ హోలీ సంబరాలలో ముఖ్య అతిథులుగా హుజూర్ నగర్ మున్సిపల్ చైర్మన్ దొంత గాని శ్రీనివాస్ , వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జున్ , కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ కోతి సంపత్ రెడ్డి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గెల్లి రవి కౌన్సిలర్లు వాసవి క్లబ్ ఆర్ఎస్ ఉప్పల రామ్ నరేష్ జెడ్ సి కరాలపాటి పాపారావు అధ్యక్షులు వీరవెల్లి వెంకటేశ్వర్లు ప్రధాన కార్యదర్శి ఉప్పల వెంకటేశ్వర్లు కోశాధికారి కాళంగి నరసింహారావు వాసవి వనిత క్లబ్ లెజెండ్ జెడ్ సి పోలిశెట్టి ఝాన్సీ వెంకటేశ్వర్లు అధ్యక్షురాలు పెనుగొండ రాజ్యలక్ష్మి వెంకటేశ్వర్లు ప్రధాన కార్యదర్శి వెచ్చ శ్యామల మాధవ్ కోశాధికారి ఆరేటి వెంకట లక్ష్మీ కన్నె గుండ్ల అశోక్ వర్తక సంఘం ప్రెసిడెంట్ నీరుమళ్ళ నరసింహారావు వాసవి క్లబ్ కార్యవర్గ సభ్యులు చేపూరి అనంతరాములు పెండ్యాల నాని హరీష్ నరసింహ రావు సతీష్ చిరంజీవి కిరణ్ చంద్రశేఖర్ శ్రీనివాస్ దయాకర్ వాసవి వనిత క్లబ్ లెజెండ్ కార్యవర్గ సభ్యులు గీత ప్రవల్లిక స్రవంతి మౌనిక విజయలక్ష్మి కళ్యాణి మాధురి మౌనిక స్రవంతి కొత్త కళావతి వీరవెల్లి పద్మావతి కాలంగి శ్రీలత రాధ శిరీష భవాని రాధ లు పాల్గొన్నారు.



## ఆశా కార్యకర్తల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

### ఐ ఎన్ టి యు సి ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్న గౌడ్

హుజూర్నగర్ మార్చి 04 (వాయిస్ టుడే ప్రతినిధి): ఆరోగ్య రంగంలో గ్రామీణ స్థాయిలో కీలక పాత్ర పోషిస్తున్న ఆశా కార్యకర్తల సేవలు అమూల్యమైనవనీ తల్లీబిడ్డల ఆరోగ్యం, టీకాలు, జ్వర సర్వేలు, ప్రభుత్వ పథకాల అమలు వంటి అనేక కార్యక్రమాల్లో వారు అహర్నిశలు శ్రమిస్తున్నారని రాష్ట్ర ఐ ఎన్ టి యు సి ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్న గౌడ్ అన్నారు. హుజూర్ నగర్ పట్టణంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తక్కువ వేతనాలు, ప్రోత్సాహక రుసుముల ఆలస్యం, పనిభారం పెరగడం వంటి సమస్యలు ఎదుర్కొంటున్నారని, ఆశా కార్యకర్తల వేతనాల విడుదలలో సమస్యలను రాష్ట్ర వైద్య మరియు ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ దృష్టికి తీసుకెళ్లి వారి న్యాయమైన డిమాండ్ల సాధన కోసం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి అనుబంధ ఆశా కార్యకర్తల సంఘ జిల్లా ఉపాధ్యక్షులు సీత, మండల అధ్యక్షులు సుశీల, వర్కింగ్ ప్రెసిడెంట్ మాలతి, జ్యోతి, సబిత తదితరులు పాల్గొన్నారు.





## నిర్మల్ చరిత్రకమైన శ్యాంఘడ్ బత్తిస్ ఘడ్‌లను పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేయాలి

### మంత్రి జూపల్లి కృష్ణారావు ను కలిసి పట్టణ అభివృద్ధికి కృషి చేయాలని మున్సిపల్ ఛైర్మెన్ అప్పాల కావ్య గణేష్ చక్రవర్తి విన్నపం

నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే మార్చ్ 04: నిర్మల్ జిల్లా కేంద్రం పట్టణము లో ప్రత్యేక అభివృద్ధి పనులపై శ్రద్ధ వహించాలని నిర్మల్ పట్టణ అభివృద్ధికి సహకరించాలని అదేవిధంగా నిర్మల్ చరిత్రకమైన శ్యాంఘడ్ మరియు బత్తిస్ ఘడ్ లను అభివృద్ధి చేసి పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్ది అభివృద్ధికి కృషి చేయాలని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు ను కోరడం జరిగింది. అనంతరం మున్సిపల్ చైర్మన్ అప్పాల కావ్య, వైస్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తిలు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి అభినందించారు . ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన నిర్మల్ మునిసిపల్ చైర్మన్ అప్పల కావ్య వైస్ చైర్మన్ అప్పల గణేష్ చక్రవర్తి లను మంత్రి జూపల్లి కృష్ణారావు శాలువాతో సన్మానించి అభినందించరు ఈ సందర్భంలో నిర్మల్ నియోజకవర్గ ఇంచార్జి శ్రీహరి రావు, మాజీ మంత్రి వేణుగోపాల చారి లతో కలిసి మంత్రి జూపల్లిని కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఇన్చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు అభివృద్ధి పనులకు సానుకూలంగా స్పందించారని మున్సిపల్ చైర్మన్ అప్పల కావ్య గణేష్ చక్రవర్తి పేర్కొన్నారు.

# ఈనెల 14వ తేదీన హుజూర్ నగర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాక

**సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఇందిరమ్మ మోడల్ హౌసింగ్ కాలనీ ప్రారంభం**

**లబ్ధిదారుల ఎంపిక పూర్తిగా పారదర్శకంగా జరగాలి**

**రేషన్‌లో ఇచ్చే సన్నబియ్యంతో వెయ్యి కుటుంబాలతో భోజన ఏర్పాట్లు**

**లబ్ధిదారుల కుటుంబాలతో సీఎం సహపంక్తి భోజనం**

**సుమారు 15 ఏళ్ల కృషి ఫలించనున్నది అవినీతికి ఆస్కారం లేదు ఒక యజ్ఞంల చేస్తున్నాం**

**రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**



హుజూర్ నగర్, మార్చి 04 (వాయిస్ టుడే ప్రతినిధి) : హుజూర్ నగర్ రామస్వామి గుట్టవద్ద 110 ఎకరాలలో నిర్మించిన మోడల్ హౌసింగ్ కాలనీని ఈ నెల 14 న ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. ఈ సందర్భంగా బుధవారం రామస్వామి గుట్ట వద్ద నిర్మించిన మోడల్ హౌసింగ్ కాలనీని ఆయన పరిశీలించారు. అనంతరం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ, ఆదర్శ గృహ కాలనీ ప్రారంభానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆహ్వానించినట్లు తెలిపారు. అవసరమైతే అదనపు సమయం పనిచేసి అయినా వచ్చే ఒక వారంలో అన్ని పనులు పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. హుజూర్‌నగర్ సమీపంలోని రామస్వామి గుట్టలో 110 ఎకరాల విస్తీర్ణంలో ఈ కాలనీ నిర్మించబడింది. ఇందులో 2,160 కుటుంబాలకు సింగిల్ బెడ్‌రూమ్ ఇళ్లు కేటాయించనున్నట్లు ఆయన తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో గృహ నిర్మాణ శాఖ మంత్రిగా ఉన్న సమయంలో తాను గృహనిర్మాణ శాఖామంత్రిగా ఉన్నప్పుడు ఈ ప్రాజెక్ట్‌ను ప్రారంభించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు.

అయితే 2014లో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ ప్రాజెక్ట్ నిర్లక్ష్యానికి గురైందని ఆయన పేర్కొన్నారు. 2023లో కాంగ్రెస్ పార్టీ మళ్లీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ ప్రాజెక్ట్ పునరుద్ధరణకు చర్యలు ప్రారంభించినట్లు మంత్రి తెలిపారు. "ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో గృహ నిర్మాణ శాఖా మంత్రిగా ప్రారంభించిన ఈ ప్రాజెక్ట్‌కు ఎట్టకేలకు తిరిగి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాకే తుదిదశకు చేరుకుందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక రాజకీయ దురుద్దేశంతో ఈ పనులు ఆపివేశారని ఆయన ఆరోపించారు. "నిర్లక్ష్యం కారణంగా ఈ ప్రాంతాన్ని చెత్త మైదానంగా మార్చేశారు. 2023లో కాంగ్రెస్ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వచ్చి ఈ ప్రాజెక్ట్‌కు కొత్త ఊపిరి పోసింది," అని మంత్రి తెలిపారు. 110 ఎకరాల విస్తీర్ణంలో రూ.125 కోట్ల వ్యయంతో ఈ గృహ కాలనీ నిర్మించబడింది. మొత్తం 2,160 ఆధునిక సింగిల్ బెడ్‌రూమ్ ఫ్లాట్లు నిర్మించి అంతే సంఖ్యలో కుటుంబాలకు వసతి కల్పించనున్నారు. ఈ భూమిని ఎండోమెంట్స్ శాఖ నుంచి పూర్తి మార్కెట్ విలువ చెల్లించి, చట్టబద్ధమైన అన్ని అనుమతులతో ప్రభుత్వమే కొనుగోలు చేసిందని మంత్రి స్పష్టం చేశారు. అన్ని చట్టపరమైన నిబంధనలు పాటిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఈ కాలనీ నిర్మాణం చేపట్టింది," అని మంత్రి వివరించారు. ఒకప్పుడు నిర్లక్ష్యానికి గురైన ఈ ప్రాంతాన్ని సుసంపన్నమైన కాలనీగా తీర్చిదిద్దేందుకు సమగ్ర ప్రణాళికతో ముందుకెళ్లినట్లు తెలిపారు.

ఈ ప్రాజెక్ట్ ముఖ్యంగా ఆర్థికంగా వెనుకబడిన వర్గాలు, అత్యంత పేద కుటుంబాలు, నిరాశయులకు, నిరుపేద వ్యవసాయ కూలీలకు, రైస్ మిల్ కార్మికులు, ఏమీ లేని వారికి ఆశ్రయం, గూడు కల్పిస్తామన్నారు. లబ్ధిదారుల ఎంపిక పూర్తిగా పారదర్శకంగా ఉంటుందన్నారు. "మొదటి దశలో కేవలం 1,000 మంది లబ్ధిదారులను మాత్రమే ఖరారు చేస్తున్నామని అత్యంత అర్హులైన వారికి ప్రాధాన్యం ఇచ్చి, సూక్ష్మంగా పరిశీలించి ఎటువంటి అవకతవకలకు తావు లేకుండా ఈ ప్రక్రియ చేపడుతున్నట్లు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ శంకర్ నాయక్, జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, జిల్లా ఎస్పీ కె నరసింహ, హౌసింగ్ పీడీ సిద్ధార్థ, అర్టికల్చర్ పిడి నాగయ్య, ఆర్డీవో శ్రీనివాసులు, మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్, వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జున్, జిల్లా డీసీసీ అధ్యక్షులు నరసయ్య, తహసిల్దార్ కవిత, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించిన ముధోల్ మాజీ శాసనసభ్యులు శ్రీ విఠల్ రెడ్డి

నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే మార్చ్ 04: ముధోల్ నియోజకవర్గం బాసర మండలంలోని లబ్ది గ్రామంలో మండలంలో ఒక గ్రామాన్ని పైలెట్ విలేజ్ గా సెలెక్ట్ చేయడం జరిగింది. దానిలో భాగంగా సుమారు 82 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరిగింది 82 ఇందిరమ్మ ఇండ్లలో 60 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు జరుగుతున్నవి. పూర్తిగా నిర్మాణం పూర్తి అయిన ఇండ్లను పరిశీలించడం జరిగింది. ప్రతి గ్రామంలో కూడా సుమారు 10 నుంచి లేదా 50 వరకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం జరుగుతున్నది గ్రామాలలోని లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మన ప్రియతమ గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ రేవంత్ రెడ్డి కి మరియు గృహ నిర్మాణ శాఖ మాత్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి మరియు మన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి గౌరవనీయులు శ్రీ జూపల్లి కృష్ణారావు కి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నారు. మాజీ శాసనసభ్యులు గారి వెంట ఏఎంసి వైస్ చైర్మన్ ఎండి ఫారుక్ ఖాన్ మాజీ జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ బావని రాజన్న, లాబ్ది గ్రామ మాజీ సర్పంచ్ అమృత్ పటేల్, మాజీ సర్పంచ్ బాబురావు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.



## హోలీ ఆడిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్

నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే మార్చ్ 04 : కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో, హోలీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ హోలీ వేడుకలలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, జిల్లా ఎస్పీ జానకి షర్మిల, ఏఎస్పీ సాయికిరణ్, డిఎఫ్ఓ సుశాంత్ సుఖదేవ్ బోబడే, ఇతర అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ వేడుకల్లో భాగంగా ఒకరికొకరు రంగులు చల్లుకుంటూ, హోలీ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## పెరిగిన కరువు భత్యం 1000 బీడీకి ౧ రూ. 5.50 పైసలు వెంటనే అమలు చేయాలి

**తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్. రాష్ట్ర ఉపాధ్యక్షులు కే రాజన్న డిమాండ్**

నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే మార్చ్ 04: నిర్మల్ జిల్లా కేంద్రంలో తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో తేదీ, 4./3/.2026. రోజున నిర్మల్ జిల్లా కేంద్రంలో గల భగత్సింగ్ భవన్ లో ప్రెస్ మీట్ ఏర్పాటు చేయడమైనది. ఈ సందర్భంగా,రాష్ట్ర ఉపాధ్యక్షులు కె రాజన్న మాట్లాడుతూ తెలంగాణలో బీడీ పరిశ్రమలో సుమారు 7 లక్షల మంది బీడీ కార్మికులు పనిచేస్తున్నారు. వీరికి కరువు భత్యం 55 పాయింట్లు పెరిగింది. పాయింటుకు పది పైసలు చొప్పున రూ 5- 50 పైసలు పెరిగిందని ప్రకారం,ప్రతి 1,000 బీడీలకు రూ.268.31 పైసలు ఏప్రిల్ ఒకటవ తేదీ నుండి అమలు చేయాలని తెలిపారు. అదేవిధంగా నెలసరి జీతాల ఉద్యోగులకు నెల ఒకటి 165 రూపాయలు పెరిగింది అదేవిధంగా బీడీ ప్యాకర్లకు రోజుకు రు 5- 50 పైసలు చొప్పున వివిధ నమూనాగలిగినటువంటి బీడీ ప్యాకింగ్ కు లక్షకు ఎంత అనేటటువంటిది నిర్ణయించబడుతుంది. ఈ పెరిగినటువంటి కరువు భత్యం 1 - 4- 2026 నుంచి అమల్లోకి వస్తుంది . ఈ కరువు భత్యం పెరుగుదల రాష్ట్రంలో గల 7 లక్షల మంది బీడీ కార్మికులకు ప్రయోజనం చేకూరుతుంది. కనుక బీడీ లుచుట్టే కార్మికులు నెలసరి వేతనాల ఉద్యోగులు బీడీ ప్యాకింగ్ కార్మికులు అందరూ ఐక్యంగా సంఘటితంగా యజమాన్యాలతో పోరాడి అమలు చేయించుకోవాల్సిందిగా తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ కార్మికులందరికీ విజ్ఞప్తి చేస్తుంది ఈ ప్రెస్ మీట్ లో యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎం బక్కన్న. జిల్లాఉపాధ్యక్షులు ఆర్ రామ లక్ష్మణ్. జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ గంగన్న.జిల్లా కోశాధికారి ఎండి గఫూర్.జిల్లా నాయకులు పాల్గొన్నారు.



## సాదుల నగర్ గ్రామ మాజీ సర్పంచ్ విజయకుమార్ పద్మ 25 వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న సాదుల నగర్ మాజీ సర్పంచ్ భాస్కర్ గౌడ్

నర్సాపూర్ (వాయిస్ టుడే) : సాదుల నగర్ గ్రామ మాజీ సర్పంచ్ విజయకుమార్ పద్మ 25వ వివాహ వార్షికోత్సవంలో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు నర్సాపూర్ (వాయిస్ టుడే) : హత్నూర మండల్ సాదుల నగర్ గ్రామంలో బుధవారం నాడు సదుల నగర్ మాజీ సర్పంచ్ విజయకుమార్ పద్మ గారి వివా వార్షికోత్సవంలో పాల్గొన్న సాధుల నగర్ మాజీ సర్పంచ్ భాస్కర్ గౌడ్ ఆశీర్వదించారు ఈ సందర్భంగా భాస్కర్ గౌడ్ మాజీ గ్రామపంచాయతీ సభ్యులు వనరి గారి వీరేశం బోయిన్ మొగులయ్య గడ్డం రామరాజు సత్యనారాయణ గౌడ్ శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో సాధుల్ నగర్ బిఆర్ఎస్ నాయకులు ప్రభు గౌడ్ కమ్మరి శ్రీనివాస్ ఆంజనేయులు నీరుడి మనోహర్ లక్ష్మణ్ యాదవ్ లక్ష్మణ్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## ముఖ్య కార్యకర్తల సమావేశం

సుల్తానాబాద్ పెద్దపల్లి జిల్లా మార్చి-04 వాయిస్ టుడే : సుల్తానాబాద్ మున్సిపాలిటీ లో బిజెపి ముఖ్య కార్యకర్తల సమావేశం పట్టణ అధ్యక్షులు కూకట్ల నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి అశోక్ రావు, పల్లె సదానందం పాల్గొన్నారు. ఇటీవల జరిగిన మున్సిపాలిటీ ఎన్నికలలో వార్డు కౌన్సిలర్ సభ్యులతో సమావేశం నిర్వహించి మూడవ వార్డు అభ్యర్థి కందునూరి సమత కుమార్ లకు సన్మానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గర్రెపల్లి నారాయణ స్వామి, కోశాధికారి కామణి రాజేంద్రప్రసాద్, మాజీ మండల అధ్యక్షులు కొమ్ము తిరుపతి యాదవ్, ఓబీసీ జిల్లా అధ్యక్షులు చాతరాజు రమేష్, వాణిజ్య సెల్ అధ్యక్షులు ఎల్లంకి రాజన్న, లంక శంకర్, నాగుల మల్యాల తిరుపతి, చిట్టవేణి సదయ్య, పల్లె తిరుపతి, గుడ్ల వెంకటేష్, గజ బింకర్ పవన్, శ్రీనివాస్, వార్డు కౌన్సిలర్ లు తదితరులు పాల్గొన్నారు.



## నూతన మండల ఎంఈఓను సన్మానించిన జిల్లా దళిత జర్నలిస్టుల సంఘం ప్రధాన కార్యదర్శి



ఝరాసంగం మార్చి04 (వాయిస్ టుడే): రాయికోడ్ మండల నూతన విద్యాధికారిగా బుధవారం బాధ్యతలు చేపట్టిన జి.నర్సింలుకు జిల్లా దళిత జర్నలిస్టుల సంఘం ప్రధాన కార్యదర్శి బి బాబురావు శాలువతో సన్మానించి స్వాగతం పలికారు.

## కాళంగి వసంతకు కీర్తి రత్న అవార్డు ప్రధానం ఖమ్మం సాహితి ఆడబిడ్డలకు సత్కారం



ఖమ్మం, మార్చి 4 ( వాయిస్ టుడే): నిన్న విజయవాడ లో శ్రీశ్రీ కళా వేదిక, సవ్యసాచి గ్రూప్ ఆఫ్ ఇండియా వారి సంయుక్త ఆధ్వర్యం లో వికాస వేదిక సాహిత్య సంస్థ జిల్లా సహాయకార్యదర్శి కాళంగి వసంత కు 2026 కు గాను మహిళా ప్రత్యేక అవార్డు కీర్తి రత్న ను కత్తిమశీడ ప్రతాప్, ఈశ్వరి భూషణం, దేవికా రాణి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా అన్నిరంగాలలో మహిళలు అగ్రస్థానంలో ఉంటూ సమాజసేవా, విద్యాభివృద్ధి, శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం అంది పుచ్చుకోశీటున్నారని ప్రశంసించారు. ఈ సందర్భంగా వికాస వేదిక సాహిత్య సంస్థ రాష్ట్ర అధ్యక్షులు సాధనాల వేంకట స్వామి నాయుడు కార్యదర్శి ప్రజాకవి లెనిన్ శ్రీనివాస్,బి సత్యనారాయణ,జిల్లా కార్యదర్శి టి శ్రీనివాస్, కాంతేశ్వర్ రావు, జయవాసు, కొంపెల్లి రామయ్య, శైలజ, వసంత, మధు శ్రీ, కందుల సుధాకర్, గుడిసె రాజశేఖర్,శోభనాద్రి, సలాం, హుస్సేన్, వీరభద్రం తదితరులు అభినందనలు తెలియజేశారు.



## గాజుల భారతి శ్రీనివాస్ కు కీర్తి రత్న అవార్డు

ఖమ్మం మార్చి 4 ( వాయిస్ టుడే) : విజయవాడలో శ్రీశ్రీ కళా వేదిక, సవ్యసాచి గ్రూప్ ఆఫ్ ఇండియా వారి సంయుక్త ఆధ్వర్యం లో వికాస వేదిక సాహిత్య సంస్థ జిల్లా అధ్యక్షులు గాజుల భారతి శ్రీనివాస్ కు 2026 కు గాను మహిళా ప్రత్యేక అవార్డు కీర్తి రత్న ను కత్తిమశీడ ప్రతాప్, ఈశ్వరి భూషణం, దేవికా రాణి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా అన్నిరంగాలలో మహిళలు అగ్రస్థానంలో ఉంటూ సమాజసేవా, విద్యాభివృద్ధి, శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం అంది పుచ్చుకోశీటున్నారని ప్రశంసించారు. ఈ సందర్భంగా వికాస వేదిక సాహిత్య సంస్థ రాష్ట్ర అధ్యక్షులు సాధనాల వేంకట స్వామి నాయుడు కార్యదర్శి ప్రజాకవి లెనిన్ శ్రీనివాస్,బి సత్యనారాయణ,జిల్లా కార్యదర్శి టి శ్రీనివాస్, కాంతేశ్వర్ రావు, జయవాసు, కొంపెల్లి రామయ్య, శైలజ, వసంత, మధు శ్రీ, కందుల సుధాకర్, గుడిసె రాజశేఖర్,శోభనాద్రి, సలాం, హుస్సేన్, వీరభద్రం తదితరులు అభినందనలు తెలియజేశారు.

## చిక్కవరం ఘటన బాధాకరం : యార్లగడ్డ



కృష్ణా జిల్లా-గన్నవరం(వాయిస్ టుడే): గన్నవరం మండలం చిక్కవరం గ్రామంలో ముగ్గురు బాలురు చెరువులో పడి దుర్మరణం చెందిన ఘటన బాధాకరమని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు బుధవారం ఒక ప్రకటనలో విచారాన్ని వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియచేసారు. మృతుల కుటుంబాలను ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఇటువంటి ఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అసెంబ్లీ సమావేశాల్లో అత్యవసరమైన చర్చలు ఉన్నందువల్ల తాను మృతుల కుటుంబాలను ఓదార్చేందుకు రాలేకపోయానని పేర్కొన్నారు. కుమారులను కోల్పోయిన కుటుంబాల బాధ వర్ణనాతీతమని కుటుంబాలకు తాను అండగా ఉంటానని యార్లగడ్డ భరోసా ఇచ్చారు.



## ఝరాసంగంలో అంబరాన్నంటిన హోలీ సంబరాలు

ఝరాసంగం మార్చ్ 04 ( వాయిస్ టుడే) : మండల కేంద్రమైన ఝరాసంగం వ్యాప్తంగా బుధవారం హోలీ వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. చిన్న పెద్ద, యువతీ యువకులు అనే తేడా లేకుండా అందరూ రంగుల కేళిలో మునిగిపోయారు. ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ, పాటలకు అనుగుణంగా నృత్యాలు చేస్తూ హోలీ సంబరాల్లో ఉత్సాహంగా గడిపారు. ప్రాంతమంతా ఇంద్రధనుస్సును తలపించేలా రంగులతో నిండిపోయింది. పరస్పరం హోలీ శుభాకాంక్షలు తెలుపుకుంటూ, రోజంతా ఆనందోత్సవాల మధ్య ఈ వేడుకను జరుపుకున్నారు.

Printed by Published by : **Kotha Laxman** on behalf of Kotha Laxman, printed at and published at 10-5-336/2-1, Kishan Nagar, **Editor: Kotha Laxman.**